శ్రీరస్తు.

జ్యోతిశ్శాస్త్రాభ్యాసము సేయువారలకు

సటీకాజాతకచంద్రికయును

వచనరూపకముగ గోపాలరత్నాకరంబును

సం॥ జాతకకథాసారమును

సం॥ జాతకాలంకారంబును

ఈనాలుగ్రంథములు.

ఒకటిగా సరిజూడబడి


తణుకు నరసింహులునాయనివారి

వివేకచంద్రోదయ ముద్రాక్షరశాలయందు

అచ్చుగూర్పించి

ప్రకటింపబడెను

౧౮౬౨ సం॥



శ్రీరస్తు.

జాతకచంద్రిక.

శ్లోకం॥ సిద్ధాంతమౌపనిషదం। సిద్ధాంతం పరమేష్ఠినః।
శోణాధరం మహః కించిద్వీణాధరముపాస్మహే ॥౧॥

టీక॥ అహం-నేను-ఔపనిషదం- ఉపనిషత్సంబంధమైనటువంటిన్ని-సిద్ధాంతం నిశ్చయమైనటువంటి- పరమేష్ఠినః -బ్రహ్మయొక్క- సిద్ధాంతం- స్వస్వరూపమైనటువంటిన్ని - వీణాధరం వీణెను ధరించినటువంటిన్ని- శోణాధరం - యెఱ్ఱనైనఅధరోష్ఠముకలిగినటువంటి-కించిన్మహః- ఒకానొకసరస్వతీరూపమైనతేజస్సును- ఉపాస్మహే- ధ్యానముచేయుచున్నాను॥ తాత్పర్యము॥ బ్రహ్మసిద్ధాంతస్వరూపమైన- సరస్వతీధ్యానము. చేయుచున్నాను ॥౧॥

శ్లో॥ ఫలాని నక్షత్రదశా। ప్రకారేణ వివృణ్మహే। వయం
పారాశరీం హోరా।మనుసృత్య యథామతి॥౨॥

టీక॥ వయం- మేము. నక్షత్రదశాప్రకారేణ - నక్షత్రదశాప్రకారముగాను- ఫలాని- ఫలములనుగురించి- పారాశరీం హోరాం- పరాశరసంబంధమైనజ్యోతిశ్శాస్త్రమును- అనుసృత్య- అనుసరించి- యథామతి - పూర్వమతములనతిక్రమించనటుగాను- వివృణ్మహే- వ్యాఖ్యజేయుచున్నాను। తాత్పర్యము॥ మేము-నక్షత్రదశాక్రమముగాపూర్వీకులైనమణిత్థయవనాచార్యాది। మతప్రకారముగాపారాశర్యహోరను। తెలియజేయుచున్నాను.

శ్లో॥ బుధైర్భావాదయస్సర్వే। జ్ఞేయాస్సామాన్యశాస్త్ర
తః। ఏతచ్ఛాస్త్రానుసారేణ। సంజ్ఞాం బ్రూమో విశేషతః॥౩॥

టీక॥ బుధైః-పెద్దలచేత। సర్వే। సమస్తమైన। భావాదయః। భా

ద్వాదశభావములు। మొదలైనవి । సామాన్యశాస్త్రతః।
శాస్త్రానుసారముగాను। జ్ఞేయాః। తెలుసుకోదగిన । ఏత
। ఈశాస్త్రానుసారేణ । శాస్త్రానుగుణ్యముచేత । విశేషతః। వి
శేషముగాను । సంజ్ఞాం । శాస్త్రసంకేతమును । బ్రూమః। చెప్పు
చున్నాము॥ 3॥

శ్లో॥ పశ్యంతిసప్తమాన్సర్వే। శనిజీవకుజాఃపునః। విశే
షతశ్చత్రిదశత్రికోణచతురశ్రకాన్॥ ౪॥

టీక॥ సర్వే। సమస్తసూర్యాదిగ్రహములు। సప్తమాన్। వారు
వారున్నరాసులకేడవరాసులను। పశ్యంతి। చూచుచున్నారు। శని
జీవకుజాఃపునః- గురుశన్యంగారకులైతేను । విశేషతః। విశేషము
గాను। త్రిదశత్రికోణచతురశ్రములను। పశ్యంతి। చూచుచున్నా
రు॥ సూర్యాది నవగ్రహములు । తామున్న రాసులకేడవ రాసు
లను। చూచుచుందురు । శనితానున్నరాశికి । మూడవరాశినిన్నిప
దోరాశినిన్ని। గురువుతానున్నరాశికి। తొమ్మిదవరాశినిన్ని। ఐదవ
రాశినిన్ని కుజుడుతానున్నరాశికి। నాలవరాశినిన్ని। యెనిమిదవరా
శినిన్ని। విశేషదృష్టిచేత జూతురనితాత్పర్యము॥ ౪॥

శ్లో॥ సర్వేత్రికోణనేతారో। గ్రహాశ్శుభఫలప్రదాః॥
పతయస్త్రిషడాయానాం। యదిపాపఫలప్రదాః॥ ౫॥

టీక॥ సర్వేగ్రహాః। సూర్యాదిగ్రహములు। త్రికోణనేతా
రోయది। పంచమనవమాధిపతులైనట్టయితే। శుభఫలప్రదాః। శుభ
ఫలములనేయిచ్చేవారవుదురు। ఆసూర్యాదిగ్రహములే। పతయ
స్త్రిషడాయానాంయది। తృతీయషష్ఠఏకాదశములకధిపతులైన
ట్టయితే। పాపఫలప్రదాః। పాపఫలములనేయిచ్చేవారవుదురు॥ అన
గా। లగ్నమునకు అయిదవయింటివాడు। తొమ్మిదవయింటివాడు
శుభఫలములనెయిత్తురు మూడవయింటివాడు। ఆరవయింటివాడు
పదనకొండవ యింటివాడు। పాపఫలముల నేయిత్తురనెడితా

త్పర్యము॥ ౫౩

శ్లో॥ నదిశంతిశుభంనౄణాం సౌమ్యాః కేంద్రాధిపా
యది। క్రూరా శ్చేదశుభంత్వేతే ప్రబలా ఉత్తరోత్తరం॥ ౬॥

టీక ॥ సౌమ్యాః। గురుశుక్రబుధచంద్రులు। కేంద్రాధిపా యది కేంద్రాధిపతులైనట్టయితే। నౄణాం। మనుష్యులకు। శుభం। శుభఫలమును। నదిశంతి। ఇవ్వరు। క్రూరాశ్చేత్। శనిరవికుజులు కేంద్రాధిపత్యము కలిగినట్టయితే। అశుభం। పాపఫలమును। నదిశంతి। ఇవ్వరు। కింతు। ఇవుసేమంటే శుభఫలములు నిత్తురనేడి తాత్పర్యము॥ ఏతే। ఈసూర్యాదిగ్రహములు। ఉత్తరోత్తరం। లగ్నకేంద్రముకంటె। చతుర్థకేంద్రమునందు। చతుర్థకేంద్రముకంటె। సప్తమకేంద్రమునందు। సప్తమకేంద్రముకంటె దశమకేంద్రమునందు। పంచమకోణముకంటె। నవమకోణమునందు। తృతీయస్థానముకంటె షష్ఠమస్థానమునందు। షష్ఠమస్థానముకంటె ఏకాదశస్థానమునందు। ప్రబలాః। బలవంతులు॥ ౬॥

శ్లో॥ లగ్నాద్వ్యయద్వితీయేశౌ పరేషాం సాహచర్యతః
స్థానాంతరానుగుణ్యేన। భవతః ఫలదాయకౌ ॥ ౭ ॥

టీక॥ లగ్నాత్। లగ్నముకంటె। వ్యయద్వితీయేశౌ। పదిరెండవయింటివాడు। రెండవయింటివాడు। పరేషాం। ఇతరులైన శుభాశుభభావాధిపతులయొక్క। సహచర్యతః। సంబంధమువలన। స్థానాంతరానుగుణ్యేన। అన్యరాసులయందున్న అనుగుణ్యముచేతను। ఫలదాయకౌ। ఫలమునిచ్చేవారు। భవతః। అవుదురు। తేనగా। అన్యగ్రహసంబంధమువలన। అన్యరాసులయందుండడమువలన। ఆయాభావములయందు। అయాగ్రహదశాభుక్తిప్రాధాన్యముచేత ఫలములనిత్తురనేడితా॥ ౭॥

శ్లో॥ భాగ్యవ్యయాధిపత్యేన। రంధ్రేశోనశుభప్రదః।
సఏవశుభసంధాతా। లగ్నాధీశోపిచేత్స్వయం॥ ౮ ॥

టీక|| భాగ్యవ్యయాధిపత్యేన| భాగ్య|తొమ్మిదవయింటికి| వ్యయ| పదిరెండవయిల్లయిన| ఎనిమిదవయింటియొక్క. అధిపత్యేన ప్రభుత్వముచేతను| రంధ్రేశః| అష్టమాధిపతి| శుభప్రదః| శుభమునిచ్చువాడు-న-కాడు| నైవ|అతడె|స్వయంతాను|లగ్నాధీశోపిచేత్| లగ్నాధిపతిఅయినట్టయితే|శుభసంధాతా|శుభమునిచ్చును| అనగా| అష్టమాధిపతిశుభమునివ్వడు| ఆయష్టమాధిపతి| లగ్నాధిపతిఆయితే| శుభమునిచ్చును|| ౯

మూ|| అథత్రిభిశ్శ్లోకైర్గ్రహానుద్దిశ్య సౌమ్యకేంద్రత్వకౄర కేంద్రత్వరంధ్రాధిపత్వప్రయుక్తగుణదోషాన్వివిచ్యంతే||

టీక||అథ-అటుతర్వాతను| త్రిభిశ్శ్లోకైః| మూడుశ్లోకములచేతను| గ్రహానుద్దిశ్య| సౌమ్యకేంద్రత్వ| శుభగ్రహకేంద్రత్వమున్ను| కౄరకేంద్రత్వ| పాపగ్రహకేంద్రత్వమున్ను|రంధ్రాధిపత్వ| అష్టమాధిపతిత్వమున్ను| ప్రయుక్త| అనుసరించిన| గుణదోషాన్ గుణదుర్గుణములను|వివిచ్యంతే| విశదముజేసుట||ర||

మూ|| కేంద్రాధిపత్యదోషస్తు| బలవాన్గురుశుక్రయోః|
మారకత్వేపిచతయోర్మారకస్థానసంస్థితిః|| ౯||

టీక||గురుశుక్రయోః| గురుశుక్రులకు| కేంద్రాధిపత్యదోషస్తు| కేంద్రాధిపత్యదోషమైతేను| బలవాన్| ఎక్కువైనది| తయోః| ఆకేంద్రాధిపత్యదోషములతోగూడి నగురుశుక్రులకు| మారకత్వేపి| మారకముజేసుటయందు| మారకస్థానసంస్థితిః| మారకస్థాన| మారకస్థానములైనద్వితీయసప్తమములయందు సంస్థితిః| ఉండడము| బలవతి- బలము(తాత్పర్యము) గురుశుక్రులకు కేంద్రాధిపత్యదోషముబలము| కేంద్రాధిపత్యదోషముగలిగిన| గురుశుక్రులుమారకస్థానములయందుంటె మరణముజేసుటయందుబలవంతులు

మూ|| బుధస్తదనుచంద్రోపి| భవేత్తదనుతద్విధః|

నరంధ్రేశత్వదోషస్తు సూర్యాచంద్రమసోర్భవేత్ ॥౧౦॥

టీక॥ తదను। పిమ్మట। బుధః। బుధుడు। తద్వ్యధః। గురుశుక్రులకంటెకొంచెండర్బలముగలదోషముగలవాడౌను। చంద్రోపి। చంద్రుడున్ను। తద్వ్యధః। అబుధదోషముకంటెకొంచెందోషముగలవాడు। రంధ్రేశత్వదోషస్తు। అష్టమాధిపత్యదోషమైతె। సూర్యాచంద్రమసోః। సూర్యచంద్రులకు। నభవేత్। లేదు। తాత్పర్యము॥ గురుశుక్రులకంటె। బుధుడు। కొంచెందోషము సేసును। బుధునికంటె। చంద్రుడుకొంచెందోషముసేసును। సూర్యచంద్రులకష్టమాధిపత్యదోషములేదు॥ ౧౦

మూ॥ కుజస్యకర్మనేతృత్వే ప్రయుక్తశుభకారితా।
త్రికోణస్యాపినేతృత్వే నకర్మేశత్వమాత్రతః ॥౧౧॥

టీక॥ కుజస్య। కుజునికి। కర్మనేతృత్వప్రయుక్తశుభకారితా। కర్మనేతృత్వ। దశమాధిపత్యముయొక్క। ప్రయుక్త। కూడడమువల్ల। శుభకారితా। శుభముజేసుట। త్రికోణస్య। పంచమస్థానముయొక్క। నేతృత్వేసత్యేవ। అధిపత్యముగలుగుచున్నట్టయితే। కుజస్య। కుజునికి। కర్మనేతృత్వప్రయుక్తశుభకారితా। దశమాధిపత్యముయొక్క కూడడమువలనశుభముజేసుట॥ కర్మేశత్వమాత్రతః। కుజుడుదశమాధిపత్యమువలననైతే। న। శుభమునివ్వడు॥ తాత్పర్యము॥ కుజునికిపంచమాధిపత్యముగలుగుచుండగా। దశమాధిపత్యము శుభము। అకుజుడు। పంచమాధిపత్యములేక। దశమాధిపతియైతే నశుభుడు॥

మూ॥ యద్యద్భావగతావాపి యద్యద్భావేశసంయుతౌ
తత్తత్ఫలాని ప్రబలౌ ప్రదిశేతాంతమోగ్రహౌ ॥ ౧౨॥

టీక॥ తమోగ్రహౌ। రాహుకేతువులు। యద్యద్భావగతావాపి। యేయేస్థానములనుబొందినా। యద్యద్భావేశసంయుతౌ। యేయేస్థానాధిపతులతో కూడుకున్నప్పటికిన్ని। చూడబడినప్పటికి

న్ని| ప్రబలా| బలవంతులై| తత్తత్ఫలాని| ఆయాఫలములను| ప్ర
దిశేరాం| ఇచ్చినవారు|| ౧౨

సామాన్యశుభయోగములు.

మూ|| కేంద్రత్రికోణపతయస్సంబంధేనపరస్పరం
ఇతరైరప్రసక్తాశ్చేద్విశేషశుభదాయకాః||౧౩||

టీక|| కేంద్రత్రికోణపతయః| కేంద్రములయొక్కయు త్రికోణత్రికోణములయొక్కయు పతయః| అధిపతులు| పరస్పరం| ఒకరికొకరు| సంబంధేన| సంబంధముచేతను|| అనగా| కేంద్రాధిపతులకు త్రికోణాధిపతులసంబంధమనియర్థము|| ఇతరైః| తృతీయ్యషష్ఠైకాదశాష్టమాధిపతులతోడను అప్రసక్తాః| సంబంధములేనట్టయితే| విశేషశుభదాయకాః| విశేషశుభమునిచ్చేవారు| భవంతి| అవుచున్నారు|| అనగా| కేంద్రాధిపతులకు త్రికోణాధిపతులసంబంధముగలిగితే శుభఫలమునిత్తురు| యితరులైనతృతీయ్య| షష్ఠదశ| అష్టమాధిపతులతో జేరనట్టయితే విశేషఫలమునిత్తురని తాత్పర్యము|| ౧౩

తర్వాత|| ఏడుశ్లోకములపర్యు రాజయోగము.

మూ|| కేంద్రత్రికోణనేతారౌదోషయుక్తావపిస్వయం|
సంబంధమాత్రాద్బలినౌ| భవేతాంయోగకారకౌ||౧౪||

టీక|| కేంద్రత్రికోణనేతారౌ| కేంద్రత్రికోణాధిపతులు| స్వయం| తమను| దోషయుక్తావపి| దోషస్థానసహవర్యాదిదోషములతోడను| యుక్తావపి| కూడుకున్నవారైనప్పటికిన్ని| సంబంధమాత్రాత్| కూడాయుండేసంబంధమువలన| బలినౌ| బలవంతులై| యోగకారకౌ యోగమునిచ్చేవారు| భవేతాం| అవుచున్నారు తాత్పర్యము| కేంద్రత్రికోణాధిపతులు| షష్ఠాష్టమవ్యయాధిపత్యదోషముగల వారైనప్పటికిన్ని| ధర్మకర్మాధిపతులసంబంధమువలననున్ను| ధర్మకర్మస్థానస్థితులవల్లనున్ను| రాజ యోగ

మునిత్రయ॥ ౧౪

మూ॥ నవసేత్తాం వ్యత్యయేన। తావుభౌ ధర్మకర్మణోః।
ఏకత్రాన్యతరో వాపి। వసేచ్చేద్యోగకారకౌ ॥ ౧౭॥

టీక॥ తావుభౌ। నవమదశమాధిపతులు। ధర్మకర్మణోః। నవమ
దశమాధిపతులకు। వ్యత్యయేన। విపర్యయముగాను। నివసేతాం
చేత్। ఉన్నట్టుఅయితే। అన్యతరః। నవమదశమాధిపతులలోనొ
కడు। ఏకత్ర వా। నవమదశమములలోనొకస్థానమందైన। అన్యత
రోవా। భాగ్యస్థానమునందు। దశమాధిపతిగాని। దశమస్థానము
నందు- నవమాధిపతిగానివీరిలో నొకడు- నివసేచ్చేత్ - ఉన్నట్టు
అయితే- యోగకారకౌ- యోగములనిచ్చేవారు - భవతః - అవు
చున్నారు॥ తాత్పర్యము- నవమాధిపతినవమమందున్న- దశమా
ధిపతిదశమమందున్నట్టుఅయితెనొక రాజయోగము - నవమాధిప
తిదశమమందున్నదశమాధిపతినవమమందున్నట్టుఅయితె - నొ
కరాజయోగము - నవమదశమాధిపతులిద్దరు నవమమందున్నట్టు
అయితెనొకరాజయోగము- భాగ్యరాజ్యాధిపతులు నవమదశమ
ములుగాకనితరస్థానములయందు- వారిద్దరుగలిసియున్ననొకరా
జయోగము- వీరిద్దరు- అన్యోన్యవీక్షణములుగలిగినా - యొకనక్ష
త్రమునందేకపాదమునందున్ననొకరాజయోగము॥ ౧౫

మూ॥ త్రికోణాధిపయోర్మధ్యే। సంబంధాయేనకేనచిత్ ॥
కేంద్రాధిపస్యబలినో। భవేద్యదిసయోగకృత్ ॥ ౧౬॥

టీక॥ బలినః- బలవంతుడైన- కేంద్రాధిపస్య- కేంద్రాధిపతి
కి- త్రికోణాధిపయోః- నవమపంచమాధిపతులయొక్క- మధ్యే-
లోపలను - ఏనకేనచిత్ - యవనితోనైనానొకనితోటి సంబంధ
ము- భవేద్యది - కలిగినట్టుఅయితే - ఆసంబంధము - యోగకృత్ -
యోగ- రాజయోగమును- కృత్ - సేయుచున్నది - తాత్పర్యము॥
కేంద్రాధిపతులు - నవమ పంచమాధిపతులతో గూడితె - రాజ

యోగము॥ ౧౬

మూ॥ దశాస్వపి భవేద్యోగః॥ ప్రాయశో యోగకారిణోః।
దశాద్వయీమధ్యగతా । తదయుక్ఛుభ కారిణాం॥౧౭॥

టీక॥ యోగకారిణోః - రాజయోగకారకులైన రెండుగ్రహముల యొక్క - దశాద్వయీమధ్యగతః - దశా - దశల యొక్క - ద్వయీ - రెంటి యొక్క - మధ్య - మధ్యము - గతః - పొందిన - తదయుక్ - తత్ - ఆయోగకారకులతో - అయుక్ - సంబంధము లేని గ్రహము - శుభకారిణాం - శుభ - శుభమును - కారిణాం చేసే గ్రహముల యొక్క - దశాసు దశలయందు - ప్రాయశః - మిక్కిలి - యోగః - యోగకారకుడుగాను - భవతి - అవుచున్నాడు - తాత్పర్యము॥ యోగకారకులైన - గ్రహద్వయములనడుమనున్న గ్రహము - ఇవ్వాకటాయి - నప్పటికిన్ని - శుభగ్రహదశల - యందు నితడు యోగమునిచ్చును॥ ౧౭

మూ॥ యోగకారకసంబంధాత్। పాపినోపి గ్రహాస్స్వతః।
తత్తద్భుక్త్యనుసారేణ । దశేయుర్యౌగికం ఫలం॥ ౧౮॥

టీ॥ గ్రహాస్స్వతః - తాము - పాపినోపి - తృతీయషష్ఠాధిపత్యములనల పాపులైనప్పటికిన్ని - యోగకారకసంబంధాత్ - యోగకారక - యోగములిచ్చే గ్రహములతోడను - సంబంధాత్ - సంబంధము గలవారై। తత్తద్భుక్త్యనుసారేణ । తత్తత్ । ఆయా గ్రహముల యొక్క। భుక్తి॥ భుక్తుల యొక్క । అనుసారేణ । అనుసరించడము చేతను। యౌగికం। రాజయోగసంబంధమైన। ఫలం। రాజయోగఫలమును। దిశేయుః। ఇవ్వతగినవారు। తాత్పర్యము॥ రాజయోగగ్రహములతో జేరిన పాపగ్రహములు వారివారి। భుక్తి వచ్చినపుడు రాజయోగము నివ్వగలరు॥ ౧౮

మూ॥ యది కేంద్రే త్రికోణే వా। నివసేతాం తమోగ్రహౌ
నాథేనాన్యతరస్యైవ। సంబంధాద్యోగకారకౌ॥ ౧౯॥

టీక॥ కేంద్రేవా- కేంద్రస్థానములయందుగాని- త్రికోణేవా- పంచమనవములయందుగాని- తమోగ్రహౌ - రాహుకేతువులు- నివసేతాంయది- ఉండినవారైనట్టయితె- అన్యతరస్య - ఇతరస్థానముయొక్క- నాథేన- అధిపతితోడను। సంబంధాత్। సంబంధమువలన। యోగకారకా। యోగమునిచ్చేవారు। భవతః। అవుదురు। తాత్పర్యము। లగ్నచతుర్థసప్తమదశమస్థానములయందుగాని। పంచమనవములయందుగాని। రాహుకేతువులుండినట్టయితె। అన్యస్థానాధిపతిసంబంధమువలనరాజయోగమునివ్వగలవారు॥ ౧౯

శ్లో॥ కేంద్రత్రికోణాధిపయో। రైక్యేతే యోగకారకాః।
అన్యత్రికోణపతినా। సంబంధాయదికింఫలం॥ ౨౦

టీక॥ కేంద్రత్రికోణాధిపయోః। కేంద్రత్రికోణాధిపతులయొక్క। ఐక్యేసతి। ఏకత్వముకలుగుచుండగాను। తె। ఆకేంద్రత్రికోణాధిపతులు। యోగకారకాః। యోగ। రాజయోగమును। కారకాః చేసేవారు। భవంతి। అవుచున్నారు। అన్యత్రికోణపతినా। అన్య। ఇతరమైన। త్రికోణ। పంచమనవములయొక్క। పతినా। అధిపతితోడను। సంబంధాయది। సంబంధముకలిగినట్టయితె। కింఫలం। వేశేషము। అనగానధికఫలమిత్తురు। తాత్పర్యము। కేంద్రాధిపతులు త్రికోణాధిపతులొక్కడనున్నట్టయితె రాజయోగమునివ్వతగినవారు। అన్యత్రికోణాధిపతిసంబంధమువలననత్యంతరాజయోగమిత్తురు॥ * * * * * ౨౦

శ్లో॥ ధర్మకర్మాధినేతారౌ। రంధ్రలాభాధిపౌయది॥
తయోస్సంబంధమాత్రేణ। నయోగంలభతేనరః॥ ౨౧

టీక॥ ధర్మకర్మాధినేతారౌ। ధర్మ। తొమ్మిదవయింటియొక్క। కర్మ। దశమస్థానముయొక్క। నేతారౌ। అధిపతులు। రంధ్రలాభాధిపౌయది। రంధ్ర। అష్టమస్థానముయొక్క। లాభ। పదనకొండవయింటియొక్క। అధిపౌయది। అధిపతులైనట్టయితె। తయోః। వా

ధిరయోః| సంబంధమాత్రేణ| కలియడము చేతనే| నరః| జాతకుడు| యోగం| యోగమును| నలభతె| పొందడు| తాత్పర్యము| నవమదశమాధిపతులతో అష్టమలాభాధిపతులు గలసియుండినట్టయితె జాతకునికి యోగములేదని చెప్పుట| తయోస్సంబంధమాత్రేణఅని చెప్పుటవలన అన్యయోగకారకసంబంధమువలన రాజయోగముగలదని చెప్పతగినది||

అవతారిక| అథాయుర్దాయముచ్యతె| ఇకనాయుర్దాయమును గ్రంథకర్త చెప్పుచున్నాడు||

మూ|| అష్టమంహ్యాయుషస్థాన| మష్టమాదష్టమంవతత్||
తయోరపివ్యయస్థానం| మారకస్థానముచ్యతె|| ౨౨

టీక|| ఆయుషః| ఆయుస్సుయొక్క| స్థానం| స్థానము| అష్టమం ఎనమిదవయిల్లు| అష్టమాత్| అష్టమముకంటె| అష్టమంచ| ఎనిమిదవయిల్లున్ను ఆయుస్థానము| అనగా తృతీయ స్థానమని భావము| తయోరపి| ఆతృతీయాష్టమస్థానముల యొక్క| వ్యయస్థానం| పన్నెండవయిల్లు| అనగా| రెండవ యేడవయిండ్లనియర్థము| మారకస్థానం| మరణస్థానమని| ఉచ్యతె| చెప్పబడుచున్నది| తాత్పర్యము లగ్నమునకెనిమిదవయిల్లుమూడవయిల్లుఆయుస్థానములు| ఎనిమిదవయింటినుంచి| ఎంచగానేడవయిల్లు| ఆయష్టమమునకువ్యయస్థానమైనందుననేడవస్థానము మారకస్థానము మూడవయింటిదగ్గరనుంచి యెంచగాలగ్నమునకురెండవ యిల్లు మూడవయింటికి వ్యయస్థానము గనక| ఈరెండవయిల్లు| మారకస్థానము| ఈవిధముగా| ద్వాదశ రాశిభావములకుప దిరెండవయిల్లు| వ్యయస్థానముగాతెలియదగినది|| * * * ౨౨

మూ|| తత్రాప్యాద్యవ్యయస్థానా| దుత్తరంబలవత్తరం||
తదీశతుస్తత్రగతాః| పాపినస్తేనసంయుతాః|| ౨౩

టీక|| తత్రాపి| మొదటజెప్పినమారక స్థానములయందున్న

ఆద్యవ్యయస్థానాత్। ఆద్య। మొదటజెప్పినయష్టమస్థానమునకు। వ్యయ। పది రెండవయిల్లయినస్థానాత్। మారకస్థానమైనయేడవ యింటికంటెను। ఉత్తరం। మూడవయింటికి పదిరెండవయిల్లయినద్వితీయమారకస్థానము। బలవత్తరం। బలమైనమారకమునుజేసును। తదీశయోః। ఆద్వితీయస్థానాధిపతికంటెను। తత్ర। ఆద్వితీయస్థానమందు। గతాః। ఉండిన। లేన। ఆద్వితీయస్థానాధిపతితోడను। సంయుతాః॥ కూడిన గ్రహములు। పాపినః। బలమైనమారకముజేయుట మందుపాపాత్ములు। తాత్పర్యము॥ సప్తమమారకస్థానముకంటె ద్వితీయమారకస్థానముబలము। ఆసప్తమద్వితీయాధిపతులకంటె సప్తమద్వితీయస్థానములయందున్న। గ్రహములుమారకముచేయుటమందెబలమైనపాపాత్ములు॥ * * * ౨౩

మూ॥ తేషాంశాంవిపాకేషు। సంభవేన్నిధనంనృణాం।

తేషామసంభవేసాక్షా। ద్వ్యయాధీశదశాస్వపి॥ ౨౪

టీక॥ తేషాం। అమారకస్థానములయొక్కమారకాధిపతులతో సంబంధముసేసినపాపగ్రహములయొక్క। దశావిపాకేషు। దశా దశలయందు। విపాకేషు। పరిపక్వమందు। అనగాదశాంతమందని భావము। నృణాం। మనుష్యులకు నిధనం। మరణము భవేత్। కాతగ్గది। తేషాం। ఆగ్రహములకు। అసంభవే। మరణమును జేయుటముసంభవించకపోయినపక్షమందు। వ్యయాధీశదశాస్వపి। వ్యయసప్తమద్వితీయస్థానములకు-అధీశ-ప్రభువులైనసప్తమద్వితీయాధిపతులయొక్క- దశాస్వపి-దశలయందును- నృణాం- మనుష్యులకు- నిధనం - మరణము - భవేత్ - కలుగుచున్నదితాత్పర్యము॥ సప్తమద్వితీయస్థానములయందున్నగ్రహములు - సప్తమద్వితీయాధిపతులతో సంబంధముజేసినగ్రహములు వారివారిదశాభుక్తులువచ్చినప్పుడుమారకమునిత్తురు వారుజేయనిపక్షమందుసప్తమద్వితీయాధిపతులదశాభుక్తులయందీపాపగ్రహములు

థిరోకః । సంబంధమాత్రేణ । కలియడము చేతనే । నరః । జాతకుడు । యోగం । యోగమును । నలభతే । పొందడు । తాత్పర్యము । నవమదశమాధిపతులతో అష్టమలాభాధిపతులు గలసియుండినట్టయితే జాతకునికి యోగము లేదని చెప్పుట । తయోస్సంబంధమాత్రేణ అని చెప్పుటవలన అన్యయోగకారకసంబంధము వలన రాజయోగము గలదని చెప్పతగినది॥

అవతారిక । అథాయుర్దాయముచ్యతే । ఇక నాయుర్దాయమును గ్రంథకర్త చెప్పుచున్నాడు॥

మూ॥ అష్టమంహ్యాయుషస్థాన । మష్టమాదష్టమంవతత్॥
తయోరపివ్యయస్థానం । మారకస్థానముచ్యతే॥ ౨౧

టీక॥ ఆయుషః । ఆయుస్సుయొక్క । స్థానం । స్థానము । అష్టమం ఎనమిదవయిల్లు । అష్టమాత్ । అష్టమముకంటె । అష్టమంచ । ఎనిమిదవయిల్లున్ను ఆయుస్థానము । అనగా తృతీయ స్థానమని భావము । తయోరపి । ఆతృతీయాష్టమస్థానముల యొక్క । వ్యయస్థానం । పనిరెండవయిల్లు । అనగా । రెండవ యేడవయిండ్లనియర్థము । మారకస్థానం । మరణస్థానమని । ఉచ్యతే । చెప్పబడుచున్నది । తాత్పర్యము లగ్నమునకెనిమిదవయిల్లు మూడవయిల్లు ఆయుస్థానములు । ఎనిమిదవయింటినుంచి । ఎంచగానేడవయిల్లు । ఆయష్టమమునకు వ్యయస్థానమైనందున నేడవస్థానము మారకస్థానము మూడవయింటిదగ్గరనుంచి యెంచగా లగ్నమునకు రెండవ యిల్లు మూడవయింటికి వ్యయస్థానము గనుక । ఈరెండవయిల్లు । మారకస్థానము । ఈవిధముగా । ద్వాదశ రాశిభావములకును దిరెండవయిల్లు । వ్యయస్థానముగా దెలియదగినది॥ * * * ౨౧

మూ॥ తత్రాప్యాద్యవ్యయస్థానా । దుత్తరంబలవత్తరం॥
తదీశతుస్తత్రగతాః । పాపినస్తేనసంయుతాః॥ ౨౩

టీక॥ తత్రాపి । మొదట జెప్పినమారక స్థానములయందున్న

మూ॥ మారకైస్సహసంబంధాన్నిహంతా పాపకృచ్ఛనిః।
అతిక్రమ్యేతరాన్సర్వా। న్భవత్యేవనసంశయః॥ ౨౭॥

టీక॥ పాపకృత్ - పాపమును సేయుచున్న. శనిః- శనైశ్చరుడు మారకైస్సహ- మారకములతోఁగూడాను- సంబంధాత్ -సంబంధమువలన- ఇతరాన్ -మారకులైనఇతరగ్రహములయిన- సర్వాన్ సమస్తగ్రహములను. అతిక్రమ్య- అతిక్రమించి- నిహంతా- మారకుడుగాను- నసంశయః- సందేహములేక- భవత్యేవ - అగుచున్నాడు- తాత్పర్యము॥ మారకగ్రహసంబంధమువలన- పాపగ్రహమైనశని - మారకగ్రహములనతిక్రమించి- మారకముసేయుచున్నాడు॥ * * * * * *

భుక్తిలక్షణము.

మూ॥ నదిశేయుగ్రహాస్సర్వే। స్వదశాసుస్వభుక్తిషు।
శుభాశుభఫలంనౄణా। మాత్మభావానుసారతః॥౨౮॥

టీక॥ సర్వే- సమస్తమైన- గ్రహాః- గ్రహములు - స్వదశాసు తనదశలయందు- ఆదౌ మొదట- స్వభుక్తిషు - తనభుక్తులయందు. ఆత్మభావానుసారతః- స్వకీయ్యభావానుగుణ్యమువలన- శుభాశుభఫలం- శుభాశుభఫలమును- నౄణాం- మనుష్యులకు- నదిశేయుః యివ్వరు- తాత్పర్యము॥ నవగ్రహములు- తమతమదశలువచ్చినప్పుడు- తమతమస్వభుక్తులయందు- తాముపాపగ్రహసంబంధమువలన పాపక్షేత్రాధిపతులైనందువలన-శుభఫలమునుగానిఅశుభఫలమునుగానియివ్వరు॥ * * ౨౮

మూ॥ ఆత్మసంబంధినో యేచ। యేయేనిజసధర్మిణః।
తేషామంతర్దశాస్వేవ। దిశంతిస్వదశాఫలం॥ ౨౯॥

టీక॥ సర్వే- సమస్తమైన- గ్రహాః - గ్రహములు- యేచ - ఏ ఆత్మసంబంధినః- తనతోఁగూడానున్నగ్రహములు. యేయే। యే యేగ్రహములు - నిజసధర్మిణః తమతోసంబంధములేనిశుభాధికా

తములలో నేవియున్నవో। యాయాగ్రహములు। తేషాం। వారి యొక్క। అంతర్దశాసు। భుక్తులయందు। స్వదశాఫలంతనుద శాఫలమును। దిశన్తి। ఇచ్చుచున్నవి। తాత్పర్యము॥ ఒకటొకటి తో గలసినగ్రహములు। స్వక్షేత్రములయందున్న గ్రహము। త ద్భావమునుజూచినగ్రహములు। యొక్కొక్కదశలో। వారివా రిభుక్తులువచ్చినప్పుడుశుభాశుభఫలమునిచ్చును॥ శ్లో

మూ॥ ఇతరేషాం దశానాథ। విరుద్ధఫలదాయినాం।
తత్తత్ఫలానుగుణ్యేన।ఫలాన్యూహ్యాని భుక్తిషు॥౩౦॥

టీక॥ దశానాథవిరుద్ధఫలదాయినాం। దశానాథ। దశానా థులకు। విరుద్ధ। విరోధమైన। ఫల। ఫలమును। దాయినాం। ఇ చ్చుచున్నటువంటి। ఇతరేషాం। ఆత్మసంబంధములేని గ్రహము లయొక్క। భుక్తిషు। భుక్తులయందు। తత్తత్ఫలానుగుణ్యేన। త త్తత్। వారివారియొక్క। ఫల। ప్రయోజనమునకు। అనుగుణ్యే న। అనుగుణ్యముచేతను। ఊహ్యాని। ఊహించదగినవి। తాత్పర్య ము॥ దశానాథునికి। విరోధఫలమునిచ్చే। ఆయాగ్రహ భుక్తు లయందు। ఆగ్రహములెక్కడనున్న స్థితిని। తెలుసుకొని। ఫలములు చెప్పదగినవి॥ ౩౦

మూ॥స్వదశాయాంత్రికోణేశో।భుక్తౌ కేంద్రపతేశ్శుభం
దిశేత్సోపిత థానోచే। దసంబంధేపిపాపకృత్ ॥ ౩౧

టీక॥ త్రికోణేశః। నవమపంచమాధిపతి। పాపకృచ్చేదపి। పాప ము చేయుచున్నవాడైనట్టయితె। అసంబంధేపి। కేంద్రాధిపతితో సంబంధములేనివాడౌచున్నంతగా। స్వదశాయాం। తనదశయం దు। కేంద్రపతేః। కేంద్రాధిపతియొక్క। భుక్తౌ। భుక్తియందు శుభం। శుభమును। దిశేత్। ఇచ్చును। సోపి। ఆత్రికోణాధిపతిన్ని తథానోచేత్। అట్లాపాపిగాకపోయినట్టయితేను। శుభం। శుభఫ లమును। దిశేత్। ఇచ్చును। తాత్పర్యము॥ పంచమనవమాధిప

తిపాపుఁడై । దశానాథునితోసంబంధములేనిసాధారణమున్నం దశా స్వదశయందు కేంద్రాధిపతి భుక్తుల యందు శుభఫల మిచ్చును ఆ కేంద్రాధిపతి పాపుఁడుగాని। పక్షమునందు । శుభఫల మునిచ్చును॥ * * * * ౩౧

* రాజయోగభుక్తిలక్షణములు. *

మూ॥ ఆరంభోరాజయోగస్య । భవేన్మారకభుక్తిషు।
ప్రలయంతితమారబ్ధం । క్రమశఃపాపభుక్తయః॥ ౩౨॥

టీక॥ మారకభుక్తిషు ।మారకాదిభుక్తులయందు ।రాజయోగస్య । రాజయోగముయొక్క । ఆరంభః । ఆరంభము । భవేత్ అగును । ఆరబ్ధం । ఆరంభించిన । తం । ఆరాయోగమును । క్రమశః । వరుసగాను । పాపభుక్తయః । పాపభుక్తులు । ప్రలయంతి మారకమునిచ్చుచున్నది । తాత్పర్యము॥ మారకాధిపతిభుక్తి। ఆరంభములోను। శుభమునిచ్చును। పాపగ్రహములు। ఆరాజయోగమును జెరచి । మారకమునిత్తురు । దశానాథునితోసంబంధముచేసిన । గ్రహభుక్తులు । రాజయోగమునిచ్చుచున్నవి । దశానాథసంబంధములేని । శుభగ్రహభుక్తులు । సమఫలములిచ్చుచున్నవి। దశానాథసంబంధములేని । యోగకారకభుక్తులు । రాజయోగమునిచ్చుచున్నవి॥ * * * * ౩౨

మూ॥ తత్సంబంధిశుభానాంచ। తథాపునరసంయుజాం।
శుభానాంతుసమత్వేన ।నాసంయుగ్యోగకారిణాం॥ ౩౩

టీక॥ తత్సంబంధిశుభానాంచ । తత్ । అతనితోను । సంబంధి సంబంధముచేసిన । శుభానాంచ । శుభగ్రహములయొక్కయును్న । భుక్తయః । భుక్తులు ।తథా ।ఆప్రకారమైనరాజయోగము ప్రలయంతి । యిచ్చుచున్నవి । అసంయుజాం । సంబంధములేని శుభానాంతు । శుభగ్రహములయొక్క । భుక్తయః । భుక్తులు। సమత్వేన । సమముగాను । ప్రలయంతి । రాజయోగమునిచ్చు చు

న్నవి । పునః । తిరుగానున్ను ।అసంసయుగ్యోగకారిణాం ।అసం యుక్ । ఆగ్రహములతోజేరకుండిన । యోగకారిణాం । యోగమునిచ్చేగ్రహముల యొక్క భుక్తయః । అంతర్భుక్తులు । క్రమశః ।వరుసగాను । ప్రలయంతి ।రాజయోగమునిచ్చుచున్నవి।తాత్పర్యము ॥ దశానాధ సంబంధముగలిగిన । శుభగ్రహ భుక్తులు రాజయోగమునిచ్చుచున్నవి ।దశానాధసంబంధములేని । శుభగ్రహములు । సమఫలమునిచ్చుచున్నవి । దశానాధ సంబంధములేని యోగకారకభుక్తులు। క్రమముగాసమఫలమునిచ్చుచున్నవి33।

మూ ॥ శుభస్యస్యవియుక్తస్య।దశయాంయోగకారకాః।
స్వస్వభుక్తిషు చేత్స్యంతి ఫలత్రిదిద్యోగకారణాం॥34॥

యోగకారకాః । యోగమునిచ్చేగ్రహములు । స్వవియుక్తస్య। స్వ। తనతో । వియుక్తస్య। సంబంధములేని। శుభస్య। శుభగ్రహము యొక్క । దశాయాం। దశయందు । యోగకారికాం। యోగమునిచ్చే గ్రహముల యొక్క। స్వస్వభుక్తిషు। తమతమ భుక్తులయందు। యోగజంఫలం । యోగమువలనబుట్టినఫలమును। కుత్రచిత్। ఒకానొకప్పుడు। ఇచ్ఛంతి। ఇచ్చుచున్నారు । తాత్పర్యము॥ యోగమునిచ్చేగ్రహములు। తనతోసంబంధములేని। గ్రహదశలో - తమతమభుక్తులయందు । రాజయోగఫలమునిచ్చుచున్నారు 34

మూ॥తమోగ్రహౌ శుభారూఢానసంబంధాశ్చ కేనచిత్।
అంతర్దశానురూపేణ। భవేతాం యోగకారకౌ 35

టీక॥ శుభారూఢౌ । శుభస్థానములయందున్న । కేనచిత్ । ఒకానొకడితోటిఅసంబంధాత్ । ఏగ్రహములతోసంబంధములేనివలన । తమోగ్రహౌ । రాహుకేతువులు । అంతర్దశానురూపేణ। అంతర్దశ। అంతర్దశల యొక్క। అనురూపేణ। అనుగుణ్యముచేతను । యోగకారకౌ। యోగమునిచ్చేవారు।భవేతాం। అగుదు

న్నారు తాత్పర్యము। శుభస్థానములయందుండే। రాహుకేతు
వులు। యితరగ్రహసంబంధము లేకబోవడము వలన। తమయంత
దశాఫలంమ। రాజయోగము నిత్తురు ౩౫

మూ॥ పాపాయదిదశానాథాః శుభానాంతదసంయుజాం
భుక్తయఃపాపఫలదాస్తత్సంయుక్శుభభుక్తయః ॥ ౩౬ ॥
మూ॥ భవంతిమిశ్రఫలదా। భుక్తయోయోగకారిణాం।
అంత్యంతపాపఫలదాః। భవంతితదసంయుజాం॥ ౩౭

టీక॥ దశానాథాః। దశానాథులు। పాపాయది। పాపులైనట్టా
యితే। తదసంయుజాం। ఆపాపగ్రహములతో జేరక। శుభానాం
శుభగ్రహముల యొక్క। భుక్తయః। భుక్తులు। పాపఫలదాః। పా
పఫలమునిచ్చేవి। భవంతి। అగుచున్నవి। తత్సంయుక్శుభభుక్తయః
తత్। ఆదశానాథునితోడను। సంయుక్। గూడుకున్న। శుభభుక్త
యః। శుభగ్రహముల యొక్క। భుక్తులు। మిశ్రఫలదాః। మిశ్రఫల
మునిచ్చేవి। భవంతి। అగుచున్నవి। తదసంయుజాం। ఆదశానాథ
సంబంధములైనటువంటి యోగకారిణాం। యోగమునిచ్చే గ్రహ
ముల యొక్క। భుక్తయః। భుక్తులు। అత్యంతపాపఫలదాః। అత్యంత
మిక్కిలి విన్నపాపఫలదాః। పాపఫలమునిచ్చేవారు। భవంతి। అగు
చున్నారు। తాత్పర్యము॥ పాపులైన దశానాథులతో గూడిన। గ్రహ
ములభుక్తులు। పాపఫలమునిచ్చును। ఆదశానాథులతో గూడిన। శు
భగ్రహభుక్తులు। మిశ్రఫలమునిచ్చుచున్నవి। ఆదశానాథులతో గూ
డని। యోగకారకులైన గ్రహముల భుక్తులు। పాపదశలైనందున
అత్యంతపాపఫలమునిచ్చును॥ ౩౭

మూ॥ సత్యపిస్వేనసంబంధే। నహంతిశుభభుక్తిషు।
హంతిసత్యపిసంబంధే। మారకఃపాపభుక్తిషు॥ ౩౮ ॥

టీక॥ మారకః। మారకమిచ్చే గ్రహ దశయందు। స్వేనసంబంధే।
స్వేన। తనతోడను। సంబంధేసత్యపి। సంబంధము గలుగుచూనుండగా

ను। తచ్ఛుభభుక్తిషు। అశుభభుక్తులయందు। నంహంతి। మారకము జేయడు స్వేన।భుక్తినాధునితోడను।సంబంధే।సంబంధము।అసత్వ పి।లేకబోవుచున్నుండగా।పాపభుక్తిషు। పాపగ్రహభుక్తులయందు హంతి-మరణము నిచ్చుచున్నాడు। తాత్పర్యము ॥ మారకగ్రహముతనదశయందు-శుభుడైన-భుక్తినాధుడు- తనతోసంబంధము గలిగిన- మారకమును సేయడు- మారకాధిపతితో సంబంధము లేని పాపగ్రహభుక్తులయందు- మరణమునిచ్చును॥ ౩౮

మూ॥ పరస్పరదశాయాంచ- స్వభుక్తౌసౌరిభార్గవౌ-
ప్రదిశేతాంవ్యత్యయేన - విశేషేణ శుభాశుభం॥ ౩౯ ॥

టీక॥సౌరిభార్గవౌ-శనిశుక్రులు-పరస్పరదశాయాం - ఒకరి కొకరిదశయందు-స్వభుక్తౌ- తమతమభుక్తియందు- వ్యత్యయేన మార్పుచేతనె. విశేషేణవిశేషము చేతను- శుభాశుభఫలం(శుభాశుభఫలమును-ప్రదిశేతాం-ఇవ్వదగినవారు-తాత్పర్యముశనిశుక్రులు- ఒకరికొకరిదశయందువారివారిభుక్తియందు- వ్యత్యాసముగాఫలమునిత్తురు - అనగా - శనిదశయందుశుక్రభుక్తివచ్చినా- శుక్రదశయందుశనిభుక్తివచ్చినా-వీర్లుశుభులైనట్టయితెశుభఫలమునిత్తురు-పాపులైతేను-పాపఫలమునిత్తురనెడితాత్పర్యము॥ ౩౯

మూ ॥ ప్రతిలగ్నంసమాలక్ష్య -పూర్వోద్దిష్టావిరోధతః-
తత్తద్గ్రహస్వరూపాణి - క్రమేణైవవివృణ్మహే॥ ౪౦ ॥

టీక ॥ వయం-మేము- ప్రతిలగ్నం - మేషము మొదలుమీనపర్యంతమున్ను- సమాలక్ష్య- ఆలోచించి - పూర్వోద్దిష్టావిరోధతః పూర్వోద్దిష్టా- గ్రహములకుపూర్వమందు జెప్పినశుభాశుభముల యొక్క - అవిరోధతః - విరోధములేకుండా - తత్తద్గ్రహస్వరూపాణి - తత్తద్గ్రహ- ఆయాగ్రహముల యొక్క- స్వరూపాణి। శుభాశుభమారకత్వతారతమ్యమును। క్రమేణైవ। వరుసగాను। వివృణ్మహే । వివరము సేయుచున్నాము । తాత్పర్యము ॥ మే

ము మేషాదిద్వాదశరాసులకున్ను పూర్వమునందు | జెప్పినగ్రహ
ములకు శుభాశుభత్వవిరోధము లేకుండా | గ్రహముల శుభతార
తమ్యమును| జెప్పుచున్నాము|| * * * * ౪౦

మేషలగ్నమునకు-

మూ|| మందసౌమ్యసితాః పాపాః | శుభౌ గురుదివాకరౌ|
నశుభం యోగమాత్రేణ | ప్రభవేచ్ఛనిజీవయోః ||
౪౧ || పరంతు తేనజీవస్య - పాపత్వమపిసిధ్యతి - కవి
స్సాక్షాన్నహంతా స్యా - న్మారకత్వేనలక్షితః||౪౨||
మందాదయోనిహంతారో-భవేయుః పాపినోగ్రహాః-శు
భాశుభఫలాన్యేవం - జ్ఞాతవ్యాని క్రియాభువః|| ౪౩

టీక|| క్రియాభువః - మేషలగ్నమునందుబుట్టినమనుష్యునకు మందసౌమ్యసితాః- శనిబుధశుక్రులు- పాపాః- పాపులు- గురుదివాకరౌ- బృహస్పతిసూర్యులు- శుభౌ- శుభులు- శనిజీవయోః- శనిబృహస్పతులయొక్క- యోగమాత్రేణ- కూడడముల చేతను- శుభం - శుభము - నభవేత్ - లేదు - అనగా- శనిబృహస్పతులుగలసినమాత్రము చేత - శుభమునివ్వరనెడి తాత్పర్యము - పరంతు ఇకనేమంటేను జీవస్య - బృహస్పతికి- పాపత్వం- పాపము-సిధ్యతి కలుగుచున్నది - గాన- శనిబృహస్పతులుకూడితె శుభమునివ్వక పోవడమేగాక-అందుబృహస్పతియొక్క-లి పాపుడనెడిభావము | మారకత్వేన| మారకలక్షణముతోను | లక్షితః కూడుకున్న - కవిః- శుక్రుడు- సాక్షాత్. ప్రత్యక్షముగా - హంత - జంపేవాడు - న స్యాత్ - కాడు- మందాదయః- శని మొదలైన- పాపినః పాపులై - న - గ్రహాః గ్రహాలు - నిహంతారః - జంపే నారు - భవేయుః అగుదురు- ఏవం- ఈవిధముగా- శుభాశుభఫలాని - శుభాశుభఫలములను- ఉహ్యాని- యోచించదగినవి|| * * * ౪౩

వృషభలగ్నమునకు.

మూ॥ జీవశుక్రేంద్రవః పాపాః। శుభాశనిదివాకరౌ। రాజ
యోగకరస్సాక్షా। దేకఏవాంశుమత్సుతః॥ ౪౪॥ జీవాద
యో గ్రహాః పాపాః। ఘ్నంతి మారకలక్షణాః। బుధైస్త
త్తత్ఫలాన్యేవం। జ్ఞేయానివృషజన్మనః॥ * ౪౫

టీక-వృషజన్మనః- వృషభలగ్నమునందుబుట్టినవానికి - జీవశు
క్రేంద్రవః- గురుశుక్రచంద్రులు- పాపాః- పాపులు-శనిదివాకరౌ
శనిసూర్యులు- శుభౌ- శుభులు-అంశుమత్సుతః- శనైశ్చరుడు-ఏ
కఏవ-ఒకడే- సాక్షాత్ - ప్రత్యక్షముగా- రాజయోగకరః- రాజ
యోగమునిచ్చును- జీవాదయః- గురు మొదలైన - గ్రహాః- గ్ర
హములు। మారకలక్షణాః। మారకలక్షణములుగలిగి। పాపాః। పా
పులై। ఘ్నంతి। చంపుచున్నారు। ఇతి। యిటని। బుధైః। పెద్దలచేత
ను। తత్తత్ఫలాని। ఆయాఫలములు। జ్ఞేయాని। తెలియదగినది ౪౫

మిథునలగ్నమునకు.

మూ॥ భౌమజీవారుణాః పాపాః। ఏకఏవశుభః కవిః।
శనైశ్చరేణజీవస్య। యోగో మేషభువోయథా॥ ౪౬॥

టీక॥ భౌమజీవారుణాః। కుజగురురవులు। పాపాః। పాపులు
కవిః। శుక్రుడు। ఏకఏవ। ఒకడే। శుభః। శుభుడు। జీవస్య। బృహ
స్పతికి। శనైశ్చరేణ। శనైశ్చరునితోడను। యోగః। కూడడము
మేషభువోయథా। మేషలగ్నమునందు బుట్టినజాతకునికెవలెనే
యోగః। యోగము॥ * * * ౪౬

మతాంతరము.

మూ॥ కుజభాన్వింద్రవః పాపాః। ఏకఏవశుభః కవిః। రాజయో
గకరౌశుక్రసోమపుత్రౌ శుభాన్వితౌ॥ ౪౭॥ శనిజీవ
సమాయోగా। త్ఫలంమేషభువోయథా। శనిస్సాక్షాన్న
హంతాస్యా। న్మారకత్వేనలక్షితః॥౪౮॥ భౌమాదయోని

హంరాశౌ । భవేయుఃపాపినో గ్రహాః । శుభాశుభఫలా
న్యేవం । జ్ఞాతవ్యాన్యుగజన్మనః॥ * * ౪

టీక॥ కుజభాన్వింద వః । అంగారకసూర్యచంద్రులుపాపాః।పా
పులు। కవిః। శుక్రుడు। ఏకఏవ। ఒకడే। శుభః । శుభుడు । శుభాన్వి
తౌ। శుభులతోగూడిన। శుక్రసోమపుత్రౌ। శుక్రబుధులు।రాజ
యోగకరౌ। రాజయోగమునిచ్చేవారు। శనిః। శనైశ్చరుడు। జీవ
సమాయోగాత్ । బృహస్పతితోగలియుటవలన। మేషభువోయ
థా। మేషలగ్నజాతకునింవలెనే। ఫలంఫలమునిచ్చును।మారకత్వే
న। మారకత్వలక్షణముతోడను। లక్షితః। గూడుకొన్న।శనిః। శనై
శ్చరుడు। సాక్షాత్। ప్రత్యక్షముగాను నహంత । చంపనివాడు।
స్యాత్।అగును। పాపినః। పాపులైన। భౌమాదయః।అంగారకుడు
మొదలైన। గ్రహాః। గ్రహములు। నహంతారః । చంపబోయే
వారు। భవేయుః। అగుదురు। ఏవం। ఈవిధముగాను। యుగజన్మ
నః। మిథునలగ్నమునందుబుట్టినవానియొక్క-శుభాశుభఫలానిశు
భాశుభఫలములు।జ్ఞాతవ్యాని।తెలియదగినది॥ * * ౪౯

కటకలగ్నమునకు.

మూ॥ శుక్రమందబుధాఃపాపాః। విధుర్త్రిషణ్ఖభూసుతౌ।
రాజయోగకరస్సాక్షా।దేవఏవధరాసుతః॥౫౦॥ భవేచ్చాం
రాజయోగస్య। కారకౌగురుభూమిజౌ । రవిస్సాక్షాన్న
హంతాస్యా। న్మారకత్వేనలక్షితః॥౫౧॥శుక్రాదిజయోసి
హంతారో। భవెయుఃపాపినో గ్రహాః। కుళీరసంభవస్యై
వం। ఫలాన్యూహ్యానిసూరిభిః॥ * * ౫౨

టీక॥ శుక్రమందబుధాః। శుక్రశనిబుధులు। పాపాః। పాపులు
గా। విదుః। తెలియుదిగ్గది। త్రిషణ్ఖభూసుతౌ। గురుకుజులున్నూ।పా
పావిదుః। పాపులనితెలుసుకోతగినది। ఏకః। ఒకడైన। ధరాసుతఏ
వ। అంగారకుడే। సాక్షాత్। ప్రత్యక్షముగాను। రాజయోగకరః

రాజయోగప్రదః। గురుభూమిజౌ। గురుకుజులు। రాజయోగస్య రాజయోగముయొక్క। కారకౌ। చేసేవారు। భవేతాం - కాతగినవారు। మారకత్వేన। మారకలక్షణముతోడను। నక్షితః కూడకున్న రవిః సూర్యుడు। సాక్షాత్। ప్రత్యక్షముగాను। నహంతా। జంపనివాడు। స్యాత్। అగును। పాపినః। పాపులైన। శుక్రాదయః। శుక్రులు మొదలైన। గ్రహాః। గ్రహములు। నిహంతారః। జంపెడివారు। భవేయుః। అగుదురు। ఏవంయీలాగున। కుళీరసంభవస్య। కటకలగ్నమునంబుట్టినవారియొక్క। ఫలాని ఫలములు। సూరిభిః। జ్యోతిశ్శాస్త్రవేత్తలచేతను ఊహ్యాని। ఊహింపదగినవి॥ ౫౨

సింహలగ్నమునకు.

మూ॥ మందసౌమ్యసితాః పాపాః। కుజఏవ శుభావహః।
ప్రభవేద్యోగమాత్రేణ। న శుభం గురుశుక్రయోః॥ ౫౩॥
గురుయుక్తోయదా భౌమః। విశేషఫలదాయకః। బుధస్సా
తున్నహంతాస్యా। మారకత్వేనలక్షితః॥ ౫౪॥ ఘ్నంతిసౌ
మ్యాదయః పాపాః। మారకత్వేనలక్షితః। ఏవం ఫలాని జ్ఞే
యాని। సింహజస్యమనీషిభిః॥ * * * ౫౫

టీ॥ మందసౌమ్యసితాః, శనిబుధశుక్రులు। పాపాః - పాపులు కుజఏవ। అంగారకుడే। శుభావహః। రాజయోగమునిచ్చెవాడు గురుశుక్రయోః గురుశుక్రులయొక్క। యోగమాత్రేణ। కూడడముచేతనే। శుభం శుభమున ప్రభవేత్। లేదు। భౌమః। అంగారకుడు। యదా। ఎప్పుడు। గురుయుక్తః। గురువుతో జేరినపుడు। ఏతే ఫలదాయకః। విశేషఫలమునిచ్చెవాడు। మారకత్వేన। మారకత్వముతోడను। లక్షితః। కూడకున్న। బుధః బుధుడు॥ నహంతా। జంపనివాడు। స్యాత్। అగును। పాపాః। పాపులైన। సౌమ్యాదయః। బుధుడు మొదలైనగ్రహములు। మారకత్వేన। మారకలక్షణముతోడను। లక్షితాః। కూడకున్నవారు। ఘ్నంతి। చంపుదురు। ఏవంయీ

ప్రకారము|సింహలగ్నజన్యస్య సింహలగ్నమునందు బుట్టినవానియొక్క-ఫలానిఫలములు|మనీషిభిః| పెద్దలచేతను| జ్ఞేయాని తెలియతగినవి||౫౫

కన్యాలగ్నమునకు.

మూ|| జీవశుక్రేందవః పాపాః| ఏకోభృగుసుతశ్శుభః|రాజయోగకరస్సౌమ్యో|భృగుపుత్రసమన్వితః||౫౬||నహంతికవిరన్యేతు మారకాఖ్యాః కుజాదయః|ఘ్నంతిపాపాశ్శుభాన్యూహ్యాన్యేవంకన్యాభువోబుధైః|| * * * ౫౭

టీక|| జీవశుక్రేందవః| గురుశుక్రచంద్రులు| పాపాః| పాపులు| ఏకః| ఒకడైన| భృగుసుతః| శుక్రుడు| శుభః| శుభుడు| భృగుపుత్రసమన్వితః| శుక్రునితోకూడిన|సౌమ్యః|బుధుడు| రాజయోగకరః|రాజయోగమునిచ్చేవాడు| కవిః| శుక్రుడు| నహంతి| మారకముచేయడు| అన్యే| తక్కి-న| కుజాదయః| అంగారకుడుమొదలయిన| మారకాఖ్యాః| మారకులనేపేర్లుగలిగిన| పాపాః| పాపగ్రహములు-ఘ్నంతి|చంపుచున్నారు| ఏవం| యీప్రకారము| కన్యాభువః| కన్యాలగ్నజాతకునియొక్క-| శుభాని| శుభములు|బుధైః| పెద్దలచేతను| ఊహ్యాని| ఊహించతగినవి|| * ౫౭

తులాలగ్నమునకు.

మూ|| జీవార్కమహిజాః పాపాః| శనైశ్చరబుధౌ శుభౌ|రాజయోగకరస్సాక్షా|దేకఏవాంశుమత్సుతః||౫౮||భవేతాంరాజయోగస్య|కారకౌ ఇందుతత్సుతౌ| కుజసాక్షాన్నహంతాస్యా| న్మారకత్వేనలక్షితః||౫౯|| జీవాదయోనిహంతారో| భవేయుః పాపినో గ్రహాః| శుభాశుభఫలాన్యేవం| జ్ఞాతవ్యానితులాభువః|| * ౬౦

టీక|| జీవార్కమహిజాః| గురుసూర్యకుజులు| పాపాః| పాపులు| శనైశ్చరబుధౌ| శనిబుధులు| శుభౌ|శుభులు| అంశుమత్సుతః| శనైశ్చరుడు| ఏకః| ఏవః| ఒకడే| సాక్షాత్| ప్రత్యక్షముగా

స॥ రాజయోగకరః। రాజయోగమునిచ్చువాఁడు। ఇందుతత్సుతౌ। చంద్రబుధులు। రాజయోగస్య। రాజయోగమున। కారకా। యిచ్చువారు। భవేతాం। అగుదురు। మారకత్వేన। మారకలక్షణముతోఁడను। లక్షితః। కూడుకొన్న। కుజః। అంగారకుఁడు। సాక్షాత్ ప్రత్యక్షముగాను। నహంత। చంపఁడు। పాపినః। పాపులయిన। జీవాదయః। బృహస్పతి మొదలయిన। గ్రహాః। గ్రహములు। నిహంతారః। చంపెడువారు। భవేయుః। అగుదురు। ఏవం। యీప్రకారముగాను। తులాభువః। తులాలగ్నజాతకుని యొక్క। శుభాశుభ ఫలాని। శుభాశుభ ఫలములు। జ్ఞాతవ్యాని। తెలియఁదగినవి॥ ౬౦

వృశ్చికలగ్నమునకు.

మూ॥ బుధశుక్రార్కితనయాః। పాపాస్సురగురుశ్శుభః।
సూర్యచంద్రమసావేవ। భవేతాం యోగకారకౌ। ౬౧॥
జీవో నహంతా సౌమ్యాద్యాః। హంతారో మారకాహ్వ
యాః। తత్తత్ఫలాని విజ్ఞేయా। న్యేవం వృశ్చికజన్మనః॥

టీ॥ బుధశుక్రార్కితనయాః। బుధశుక్రశనైశ్చరులు పాపాః। పాపులు। సురగురుః। బృహస్పతి। శుభః। శుభుఁడు। సూర్యచంద్రమసావేవ। సూర్యచంద్రులే। యోగకారకౌ। యోగమునిచ్చువారు। భవేతాం। అగుదురు। జీవః। గురువు। నహంత। చంపఁడు। మారకాహ్వయాః। మారకలక్షణములుగల। సౌమ్యాద్యాః। బుధుఁడు మొదలయినగ్రహములు। హంతారః। చంపుదురు। ఏవం। యీప్రకారము। వృశ్చికజన్మనః। వృశ్చికలగ్నమునందుబుట్టినవాని యొక్క। తత్తత్ఫలాని। ఆయాశుభాశుభఫలములు। విజ్ఞేయాని। తెలుసుకోఁదగినవి। * * * * * * * ౬౧

ధనుర్లగ్నమునకు.

మూ॥ శుక్రఏవకవిః పాపః। సుభౌ భౌమదివాకరౌ। యోగో భా
స్కరసౌమ్యాభ్యాం। న్యూనం హంతా సుమస్సు ॥౬౨॥

ఘ్నంతిశుక్రాదయఃపాపాః। హంతృలక్షణలక్షితాః॥ జ్ఞాత
వ్యానిఫలాన్యేవం। చాపజస్యమనీషిభిః॥ * * **

టీక॥ కవిః శుక్రుడు - ఏకఏవ - ఒకడే - పాపః - పాపుడు - భౌమది వాకరౌ - కుజసూర్యులు - శుభౌ - శుభులు - భాస్కర సౌమ్యాభ్యాం - సూర్యబుధులచేతను - యోగః యోగము - అంశుమత్సుతః - శని - నహంతా - చంపడు - హంతృలక్షణలక్షితాః - మారకలక్షణముతోఁగూడిన - శుక్రాదయః - శుక్రుడు మొదలయిన - పాపాః - పాపగ్రహములు - ఘ్నంతి - చంపుచున్నారు - ఏవం - యావిధముగాను - చాపజస్య - ధనుర్లగ్నమందుబుట్టినవాని యొక్క - ఫలాని - ఫలములను । మనీషిభిః । పెద్దల చేతను । జ్ఞాతవ్యాని। తెలియదగినవి॥ ౬౪

* మకరలగ్నమునకు. *

మూ॥ కుజజీవేందవఃపాపాః । శుభౌభార్గవచంద్రజౌ
రాజయోగకరస్సాక్షా। దేకఏవభృగోస్సుతః ॥ ౬౫ ॥
చంద్రాత్మజేనసంయుక్తో । విశేషఫల దాయకః । స్వ
యంచైవనహంతాస్యా। న్మందోభౌమాదయఃపరే।
నిహంతారఃపాపినస్తే । మారకత్వేనలక్షితాః । జ్ఞాత
వ్యాఃబుద్ధిరేవం।ఫలానిమృగజన్మనః॥ ౬౬

టీక॥ కుజజీవేందవః । కుజగురుచంద్రులు । పాపాః। పాపులు। భార్గవచంద్రజౌ। శుక్రబుధులు। శుభౌ । శుభులు । భృగోస్సుతః। శుక్రుడుసాక్షాత్ । ప్రత్యక్షముగా। ఏకఏవ । ఒకడే । రాజయోగకరః । రాజయోగమునిచ్చువాడు। మందః । శని । చంద్రాత్మజేన । బుధునితోఁడను। సంయుక్తః । కూడుకొని। స్వయం । తాను। విశేషఫలదాయకః।విశేషఫలమునిచ్చును । నచైవహంతా। చంపడు। పాపినః। పాపులైన। పరే। తక్కిన । భౌమాదయః । అంగారకుడు మొదలైన। తే। ఆగ్రహములు। మారకత్వేన । మారకలక్షణము

తోడవశు| లతీతాః | కూడుకొన్నవారై | నిహంతారః | చంపుదురు ఏవం | యీప్రకారము | మృగజన్మనః | మకరలగ్నజాతకుని యొక్క | ఫలాని ఫలములు | బుధై | పెద్దల చేతను | జ్ఞాతవ్యాని తెలియతగినవి|| * * * * * * * ౬౮

కుంభలగ్నమునకు-

మూ || కుజజీవేందవః పాపాః | ఏకో దైత్య గురుశ్శుభః |
రాజయోగకరాభౌమ | కవీహ్యేకో బృహస్పతిః|| ౬౮||
నహంతా ఘ్నంతి భౌమాద్యాః - మారకత్వే ననిశ్చితః -
జ్ఞాతవ్యాని బుధై రేవం - ఫలాని ఘటజన్మనః || ౬౯ ||

టీక|| కుజజీవేందవః - కుజగురుచంద్రులు - పాపాః - పాపులు. దైత్యగురుః - శుక్రుడు - ఏకః- ఒకడే శుభః- శుభుడు - భౌమకవీ- అంగారకశుక్రులు - రాజయోగకరా - రాజయోగ మునిచ్చేవార్లు- బృహస్పతిః- గురువు- ఏకోహి - ఒకడే - నహంతా-చంపడు మారకత్వేన- మారకలక్షణము చేతను- నిశ్చితాః - నిశ్చయింపబడిన- భౌమాద్యాః - అంగారకాదిగ్రహములుఘ్నంతి - చంపుదురు- ఏవం - యీవిధముగాను- ఘటజన్మనః - కుంభలగ్నజాతకుని యొక్క - ఫలాని - ఫలములు - బుధైః - పెద్దల చేత - జ్ఞాతవ్యాని - తెలియదగినవి || * * * * * * ౬౯

మీనలగ్నమునకు-

మూ|| మందశుక్రాంశుమత్సౌమ్యాః - పాపాః భౌమవిధూశుభౌ - మహీసుతగురూయోగ - కారిణౌనైవభూసుతః || ౭౦ || మారకా మారకా భిఖ్యాః - మందాద్యా ఘ్నంతిపాపినః - ఇత్యూహ్యాన్యాని బుధైస్సమ్య- క్ఫలానిఝషజన్మనః|| * * * * * * * ౭౧

టీక|| మందశుక్రాంశుమత్సౌమ్యాః- శనిశుక్రసూర్యబుధులు- పాపాః- పాపులు- భౌమవిధూ - అంగారకచంద్రులు - శుభౌ-

శుభులు - మహీసుతగురూ- అంగారకగురువులు- యోగకారిణౌ యోగమునిచ్చెవారుభూసుతః- అంగారకుడు- నైవహంతా- చంపడు- పాపినః- పాపులయిన- మారకాధికార్యః - మారకలక్షణముల తోఁగూడిన - మారకాః - మారకులైన మందాద్యాఃశని మొదలయిన గ్రహములు- ఘ్నంతి- చంపుదురు- ఇతి - ఇటని - వృషజన్మనః-మీనలగ్నజాతకుని యొక్క - ఫలాని- ఫలములు - బుధైః - పెద్దలచేతను- సమ్యక్ - లెస్సగాను- ఊహ్యాని - యోచింపదగినవి॥ ౨౧

మూ॥ ఏవంద్వాదశభావానాం- శుభాశుభఫలం విదుః -
తన్వాదిద్వాదశానాంచ - భావానాం యోజయేత్ఫలం॥

టీక ఏవం - ఇటని - ద్వాదశభావానాం - ద్వాదశభావముల యొక్క - శుభాశుభఫలం- శుభాశుభఫలమును - బుధాః । పెద్దలు। విదుః। గుతెఱుంగుదురు । తన్వాదిద్వాదశానాం । లగ్నము మొదలయినపండ్రెండవభావములుగల। భావానాంచ । భావముల యొక్క। ఫలం ఫలమును। యోజయేత్ । కల్పించదగినది॥ ౨౨

మూ॥ పాపాశ్చేన్నీచగ్రహాస్తేషా । ముచ్ఛస్థే సతికిం ఫలం।
యోగాస్తు కిం కరిష్యంతి । స్వదశానామనాగమె ॥ ౨౩ ॥

టీక॥పాపాః।పాపగ్రహములు।నీచగ్రహాః । నీచస్థానమందున్న గ్రహములు।తేషాం। ఆపాపనీచగ్రహములయొక్క।దశానాం।దశల యొక్క।అనాగమె।రాకయున్నపుడు।కింఫలం । యేమిఫలము తేషాం। ఆపాపనీచగ్రహములకు। ఉచ్ఛస్థేసతి । ఉచ్ఛస్థితికలుగుచుండగా। యోగాస్తు। యోగములున్నా। కింకరిష్యంతి। ఏమిచేయుచున్నవి। అనగానీచపాపగ్రహములుచ్ఛనున్నప్పటికిన్ని। యోగము నివ్వవనిభావము॥ * * * * * * * ౨౩

మూ॥ మిత్రశత్రుసమాయోగే । ఫలంమిశ్రంసమంవిదుః
కేంద్రత్రికోణేష్వచ్చేవా। మిత్రగ్రహసమన్వితే॥ ౨౪

టీక॥ మిత్రశత్రుసమాయోగే। మిత్రశత్రులుగూడుచుండ

గా। మిశ్రం। మిశ్రమైన। సమం। సమమైన। ఫలం। ఫలమును। విదుః తెలియతగినది। కేంద్రత్రికోణేషు। కేంద్రత్రికోణములయందు ఉచ్చే। ఉచ్చస్థానమందు। మిత్రగ్రహసమన్వితె। మిత్రగ్రహములతోఁగూడుటయందు. అధికంఫలం- అధికఫలమునిత్తురని। విదుః తెలియదగ్గది॥ * * * * * * * ౭౪

మూ॥ మిత్రరాశిగతేవాపి। మంత్రిణాయదివీక్షితే। మి
త్రయుక్తేబలవతే। రాజతుల్యోభవేన్నరః॥ ౭౫॥

టీక॥ మిత్రరాశిగతే- మిత్రక్షేత్రమందున్నటువంటిన్ని। మిత్రయుక్తె। మిత్రునితోఁగూడుకున్నటువంటిన్ని। బలవతి। బలయుక్తమైనగ్రహముమంత్రిణా। గురువుచేతను। వీక్షితేయది। చూడబడినట్లయితె। నరః। మనుష్యుడు। రాజతుల్యః। రాజుతోఁసమానుడు। భవేత్। అగును॥ * * * * * * ౭౫

మూ॥ శుభపాపాత్మకతయా। నిర్దిష్టైభ్యఃఫలంగ్రహాః।
ప్రదిశంతిశుభాఏవ। స్వదశాసుస్వభుక్తిషు॥ ౭౬

టీక॥ గ్రహాః। గ్రహములు। శుభపాపాత్మకతయా। శుభపాపులౌటచేతను। నిర్దిష్టైభ్యః। నియమములవలనుంచి। స్వదశాసు। తమతమదశలయందున్ను। స్వభుక్తిషు। తమతమభుక్తులయందున్ను। శుభాఏవ। శుభకరులై। ఫలంఫలమును। ప్రదిశంతియిచ్చుచున్నారు॥ * * * * * * * ౭౬

మూ॥ ఫలానిగ్రహచారేణ। సూచయంతిమనీషిణః। కోవ
క్తాతారతమ్యస్య। తమేకంవేధసంవినా॥ ౭౭॥

టీక॥ మనీషిణః। విద్వాంసులు। గ్రహచారేణ। నవగ్రహసంచారముచేతనే। ఫలాని। ఫలములను। సూచయంతి। తెలియజేయుచున్నారు। ఏకం। ఒకడైనా। తంవేధసంవినా। ఆబ్రహ్మనువినాగాను। తారతమ్యస్య। తారతమ్యజ్ఞానమును। కోవక్తా। ఎవడుచెప్పెడివాడు॥ * * * * * * * ౭౭

మూ॥ యజ్ఞనారాయణాభిఖ్యయాయజూకతనూభవా
శ్రీవేంకటేశ్వరార్యేణ। కృతాజాతకచంద్రికా॥ ౭౮ ॥

టీక ॥ యజ్ఞనారాయణాభిఖ్యయాయజూకతనూభవా। యజ్ఞనారాయణాభిఖ్య। యజ్ఞనారాయణుడను పేరుగల। యాయజూక। దీక్షితుని యొక్క। తనూభవా। కుమారుడైన। శ్రీవేంకటేస్వరార్యేణ। సంపద్యుక్తమైన వేంకటేశ్వరపండితుని చేతను। జాతకచంద్రికా। జాతకచంద్రికయనుజ్యోతిశ్శాస్త్రము। కృతా। చేయబడెను॥ * * * * * * * ౭౮

జాతకచంద్రిక - సంపూర్ణము.

శ్రీరస్తు.

గోపాలరత్నాకరము-వచనము-

శ్లో॥ శ్రీమద్విష్ణుపదారవిందయుగళంధ్యాయేత్సదాహృద్గతం। సంసారార్ణవతారణైకతరణిః పాపాంధకారోరవిః। తన్నామ్నాంవరమూలమంత్రజపితంమాలాంచబధ్వాగళే। జ్యోతిశ్శాస్త్రపదైఃప్రబంధకధితం గోపాలరత్నాకరం॥ * * * * * * * *

(తనుభావము.)

ఏభావమందుగానిశుభగ్రహమువుండినాచూడబడినాఆభావముశుభము। యేభావాధిపతియేభావముమజూచునో ఆభావముశుభమేను యేభావాధిపతియైనను। షష్ఠాష్టమద్వాదశాధిపతు

లతో గాని క్రూరులతో గాని గూడినా చూడబడినా నాయాభావమున కునష్టము। శత్రుక్షేత్ర షష్ఠాష్టమవ్యయస్థిత గ్రహములు బలహీనులు। ఉచ్చమిత్రస్వక్షేత్ర గ్రహములు బలవంతులు। రవికుజ బుధచంద్రగురుశుక్రులలో నెవరైననులగ్నమునుబొందినా చూచినా। లగ్నాధిపతితో కలసినా। చూచినా సౌందర్యవంతుడౌను శనిరాహువులలో నెవరైనను। కలసినంజూచినను నల్లటిశరీరముగలవాడు। సౌందర్యగ్రహములుసంబంధించిరా। శ్యామలదేహి గురుశుక్రులలో నొకరైననులగ్నగతుడైనాచూచినా శ్లేష్మదేహి శనిరాహువులువుంటె వాతదేహి। రవికుజరాహు కేతువులలో నెవరైననులగ్నమునుబొందినను చూచినను పైత్యదేహి శనిగురువులలో నొకరులగ్నగతుడైనను। చూచినను కేతువులగ్నమును బొందినను బ్రహ్మజ్ఞాని। చంద్రబుధశుక్రవులలో నొకరులగ్నగతుడైనను చూచిననుగస్తో గుణముగలవాడు। చంద్రశనులలో నొకరులగ్నమునజూచినాగూడినా స్థూలదేహి। గురురవిబుధులలో నొకడులగ్నగతుడైనా చూచినామధ్యమదేహి। లగ్నాధిపతి కేంద్రకోణోచ్చ మిత్రక్షేత్రములలో నెక్కడనుండినను। కీర్తివంతుడు। లగ్నసప్తమములలో గురుడెక్కడనున్నా దేవాగారతటాకస్థాపనలుసేయును। కీర్తివంతుడున్నగును। గురువు మేషకటకమకరవృశ్చికములలో నెక్కడనుండిననుపూర్వ ఫలమేను। లగ్నాధిపతిశుభయుక్తుడయినను। లగ్నమునుశుభుడు జూచినను। లగ్నమునశుభుడుండినను। లగ్నాధిపతినిశుభుడుజూచినను సౌఖ్యముగలవాడు। లగ్నాధిపతి కేంద్రకోణోచ్చ మిత్రక్షేత్రములలో నెక్కడనుండిననుసౌఖ్యముగలవాడు లగ్నాధిపతి క్రూరశత్రునీచగతుడైనను। షష్ఠాష్టమవ్యయగతుడయినను। లగ్నమందుక్రూరగ్రహముండినను। శరీరసౌఖ్యములేనివాడగును। బుధశనికేతువులునపుంసకులు। వీరిలో నొకరుద్వితీయపంచమసప్త

ములలోనున్నా । వీరిచేజూడబడిననును. ప్రాంసవు డగును । శనిలగ్న
మందున్నా । జూచినా స్త్రీలోలుడు । వాతదుర్బలదేహముగ
లవాడు । కుజుడులగ్నగతుడయినా జూచినా శస్త్రిబాణాగ్నిస్ఫో
టకబాధలుగలవాడు । శనిలగ్నమందుండి అత్రికోణమయి
కుజరాహువులలోనొకరుగూడియుంటేనుపంగువాడవును । చతు
ర్థాష్టమద్వాదశములలోనెక్కడనైననురవిచంద్రకుజులుండి । పా
పుడేగాని । శత్రువేగానిగలసినా జూచినా । చెముటివాడు । కుజ
చంద్రశనిరవులున లుగురుపంచమస్థానమందుండి శుభుడుగూడి
యుంటె । ముక్కు । చెవులుగోతబడును । అష్టమకుజుడయి । రవి
రాహుశనులలోనొకరుగలసినా । ముక్కుకోతబడును । అష్టమకు
జుడయి । శనికలిసినా । చూచినా । రణమందుశిరచ్ఛేదమవును । మ
కరకుంభములుజన్మలగ్నమయి । అక్కడరాహువుండి । సింహము
లోశనివుంటేను । రణమందుశిరచ్ఛేదమవును । సప్తమాష్టముల
లోనెక్కడయినను శనిగురులుకూడియుంటె రక్తకాసరోగముక
లుగును । రవియుంటె । క్షయరోగముకలుగును । లగ్నచతుర్థము
లలోలగ్నాధిపతియెక్కడనున్నా । నవమాధిపతినవములోనుం
డినా । లగ్నకర్మాధిపతులలోనొకరైనను । గురువుతోగాని శు
క్రునితోగానిగలసినా । చూడబడినా । నిరంతరముభాగ్యవంతు
డగును । లగ్నమందు । రవిరాహులుండినను । కొద్దిశిరస్సున్నా । వి
స్తారమయినదేహము । పొడుగాటిపల్లుగలవాడగును । అశ్వ
భయమున్నుకలుగును । తృతీయాధిపతిబుధుడయిలగ్నమునందుం
డికుజునితోగలసినా । చూడబడినా మూత్రద్వారములురెండయి
వుండును । కుజశనులుగూడితె । ఆమూత్రద్వారములరెంటిలో
ను । రాళ్లుపడును । ద్వితీయాధిపతిగురుచంద్రులలోనొకరితో
నైననుగలసితృతీయమందుండి । షష్ఠాష్టమద్వాదశాధిపతులలో
నొకరిచేతచూడబడినా మూగవాడగును । షష్ఠసప్తమాధిపతుల

లోనొకడువ్యయాధిపతితోగలసిశని చేతచూడబడెనామూత్ర
కృఛ్రరోగముగలుగును। కుజశనిరాహువులుషష్ఠమందువుం
డినా। గురురాహువులు లగ్నములోనుండినా। అండరోగముక
లుగును। కుజరాహువులులగ్నములోనుంటేను। దుమార్గుడ
డగును। గురురవిరాహువులుతృతీయస్థులయితె। అండరోగము
కలుగును। తృతీయలగ్నాధిపతులుగూడియుండ గారాహుగూడి
యుండగారాహుగూడినాచూచినా। అవుడలయిబుట్టుదురు। ల
గ్నమునరాహువుండిలగ్నాధిపతి। పాపునితోగూడినసమ మందు
వుండినా। నాలుగుగ్రహములువేరేయొక్కడనైనాకలిశియుం
టేనుకవలవాండ్లయిపుట్టుదురు। సూర్యునితోరాహువైనాకే
తువయినాకలిశి। అష్టమములోనుంటేనునేరము। చేతలగారిగిం
చు। గురు బుధచంద్రులలోనొకడులగ్నాధిపతి యయి వీరిలోనె
వరితోనైనారాహు కేతువులుకలిసియుండిశనిచేతచూడబడెనా
శ్వేతకుష్టుగల వాడు కన్యమిథునములలో బుధుడు వున్న। తే
క। కడమవారినిబుధుడుచూచినా। ఆసనరోగముగలవాడు। ల
గ్నాధిపతికేంద్రకోణోచ్చమిత్రక్షేత్రములయందుగురుశుక్రు
లలోనెవడయినాగూడివుండినాచూడబడియుండినా। నిరంతరం
భాగ్యవంతుడగును। యిటనితనుభావముసమాప్తము.

(ధనభావము.)

లగ్నద్వితీయాధిపతులు చంద్రునితోగలసితృతీయషష్ఠ
మద్వాదశసప్తములలోనెక్కడనున్నా నేత్రములు బోవును।
యీయద్దరుచంద్రునితోగలియకపంచమమందువున్నా। వామ
నేత్రముబోవును।శనితోకూడిపంచమ మందువుంటేను జాత్యం
ధుడవును। శనిద్వాదశమందుంటేనుదక్షిణనేత్రముబోవును। కు
జుడువుంటేను। వామనేత్రముపోను। సూర్యచంద్రులులగ్నద్వి
తీయసప్తమాలలోయెక్కడనయినావుండిశక్షికుజులలోనెవరైనా

చూడబడినట్టయితే నేత్రములు భోవును- అష్టానములో రవిచంద్రు
లుశుభ పాపుల తోగలసి నాచూడబడినా బుద్బుదనేత్రములుగల
వాడు - లగ్నద్వితీయములలో గురువయినా చంద్రుడయినా రవి
యయినా వున్నట్టయితే శ్యావర్ణమైన విశాలనేత్రములు రక్తరేఖ
లలో టినుండును- చతుర్గాలాకారమైన ముఖము గలవాడున్నగును
ద్వితీయాధిపతిచంద్రుని తో జేరితే విశాల నేత్రములుగలవాడు
ద్వితీయాధిపతితో జేరితే రక్తరేఖతో విశాలనేత్రములుగలవా
డు- పాపగ్రహములు ముగ్గురుగలసి షష్టాష్టమ ద్వాదశ ములలో
నుండినట్టయితే గుడ్డివాడగును - కటక ములో శనివుండి శత్రుగ్ర
హముచేత చూడబడినా కూడబడినా అంధుడౌను - మకరమున రవిశ
త్రుగ్రహ ములతో గూడియుండి చంద్రునితో గూడినా చూడబడి
నా అంధుడవును- త్రికోణలగ్నములయందెక్కడరాహువుండి
నను చోరుడగును- దశమాధిపతిషష్టాష్టమ ద్వాదశములలో నెక్క
డనుండినను చోరమూలార్ధనప్రాప్తికలుగును - ఆఅష్టమలాభాధి
పతుల లోనొక డుశత్రుక్షేత్రగతుడయినాని చుడయి నాచోర
మూలార్ధప్రాప్తియగును - ద్వితీయాధిపతి స్వక్షేత్రోచ్చ- అ
ష్టమ కేంద్రకోణ ములలోనుండినశుభగ్రహము చే చూడబడినా
కూడబడినా- నేత్రసౌఖ్యమున్ను ధనవృద్ధిన్ని - మృదువాక్యతాను
న్న విద్యయున్ను సుఖమున్ను గలవాడు - ద్వితీయాధిపతిపాపసం
బంధమయినాచూడబడినా శత్రునీచ షష్టాష్టమద్వాదశములలో
నుంటేను పూర్వము వక్కాణించబడిన ఫలముల విపర్యాసము
గా జరుగును - ధనాధిపతి తుంగ కేంద్రము లలో నుంటె నే కకళ
త్రముల గవాడు ధనవనమాధిపతులలోనొకరు యెన్నిగ్రహము
లతో గలసియుంటె అన్నికళత్రములు గలుగునని భావము - రవికుజ
క్షేత్రములు జన్మలగ్నమయి శనియుండి శత్రుపాపులతో గలసియుం
టేను కతఋరియగును భుజచ్ఛేద మున్నగును కుజ కేతువులు లగ్న

మునం దుండిశత్రుగ్రహములతో గూడబడితేను-కర్తరియై నాగును హస్తచ్ఛేదమున్నగును-ధనాధిపతిచంద్రునితో గలసిఉచ్చ కేంద్రములలో నుంటే ను వెండిపాత్రయందు భుజించును-ధనాధిపతి గురువుతో గలసిఉచ్చ కేంద్రములలోనుంటేను బంగారుపాత్రలో భుజించును-శుక్రుడుగూడియుంటేను రజితపాత్రయందుభుజించును-ధనాధిపతితుంగకేంద్రకోణమిత్రక్షేత్రములలోనుంటేను సౌఖ్యముగలవాడున్ను స్వల్పాహారముగలవాడున్నగును-ధనాధిపతినీచశత్రుకర్మారషష్టాష్టమ ద్వాదశములలో నున్నా రాహుకేతువులలో నొకరుకలసి నాబహుభోజనప్రియు డగును-ధనస్థానములో శుభుడుండి నీశుభుడిచె జూడబడినట్టయితేను విశేషధన ముకలుగును- లగ్నధనలాభాధిపతులుపాపయుక్తము లేక కేంద్రకోణములలోనుంటేను ధనవంతుడగును - ధనాధిపతి యయినా - సప్తమాధిపతియయినా- శుభక్షేత్రమందుండిశుభునితో గలసినాచూడబడినా జీవమానకళత్రములురెండుకలుగును - ధనపంచమాధిపతులుకలసికశత్రుక్షేత్రములలోనుండిరాహువుచేతగలసినా జూడబడినా - మ్లేచమూలకమయిన ధనముగలుగును- ధనాధిపతి - బుధునితో గలసి కేతువుచెగూడబడినా చూడబడినా - హేమరత్నాదిలాభముకలుగును - యిటనిధనభావముసంపూర్ణము॥

(తృతీయభావము-)

తృతీయాధిపతిద్వితీయషష్టసప్తమద్వాదశశత్రునీచరాసులయందుంటేను(భ్రా)తృనాశనమగును - కుజుడు పాపునితోగలసినాచూచినను(భ్రా)తృనాశనము - తృతీయాధిపతిలాభగతుడయితే(భ్రా)తృనాశనము- తృతీయములోక్రూరగ్రహంబులుండినను(భ్రా)తృనాశనము -లగ్నతృతీయాధిపతులలోనెవరయినను బలుతయి - (కూ)రునితో గలసినపుడు - సాపత్న్య(భ్రా)తృవుకలుగను - కుజుడుచంద్రునితోగలసితేను సాపత్న్య మాత్రుస ను

త్తానముకలుగును - లాభాధిపతితృతీయమందువుంటే ఆదేఫల
ము- తృతీయములో క్రూరులువున్నా ఆదేఫలము - తృతీయాధిప
తిలాభములోవుంటేనుఆదేఫలము - ఆతృతీయాధిపతి కేంద్రకో
ణోచ్చమిత్రస్థానములయందుండేను(భ్రా)తృవృద్ధియగును - తృ
తీయాధిపతితోబుధుడుకలిసినాచూచినాఆదేఫలము - తృతీయా
ధిపతిఉచ్చుడయితృతీయమందున్నాభాగ్యాధిపతియయినారా
జ్యాధిపతియయినను గలసినాచూచినా(భ్రా)తృవులుభాగ్యవం
తులవుదురు - తృతీయమందు రవికుజరాహుకేతువులలోనొక
డుండినను శౌర్యముగలవాడు - చంద్రశుక్రబుధులలోనొక
డుండినను- భయస్తుడున్ను బుద్ధుడున్నగును- శనిగురువులలోనొ
డుండినను - ఉదారకీర్తిగల వాడు - తృతీయాధిపతికుజునితోగూ
డితే - రాజమూలకముగాధనముగలుగును - వారిద్దరుయేయంశ
యందుగానికూడితేరాజమూలకముగా ధనముకలుగును - గురు
రవిరాహువులుముగ్గురున్ను తృతీయమందువుంటేనుఅంతరో
గముకలుగును - తృతీయస్థానమునందుపురుషగ్రహమువున్నా
జూచినావెంబడిగాపురుషుడుజన్మించును- స్త్రీగ్రహములువున్నా
జూచినావెంబడిగా స్త్రీజననముకలుగును- తృతీయాధిపతిషష్ఠా
మద్వాదశాధిపతులతోగలసినా అందువుండినాధైర్యహీనుడు
యిటని(భ్రా)తృభావముసంపూర్ణము॥

(మాతృభావము.)

సప్తమాధిపతికేంద్రకోణములలోనుండినా-శుక్రునితోగలసి
నా - వాహనాధిపతినవమమును బొందినా వాహన
మంతుండు - సప్తమాధిపతితో నవమదశమాధిపతులలో
నొకడుగూడియుంటేను వాహనవంతుండు - చతుర్థమందు
గురుశుక్రులలోనొకరుయున్నా వాహనవంతుడు- చతుర్థాధి
పతితో - నవమదశమాధిపతులలోనొకడుగూడితేనువాహనవం

తుడు- లగ్నాధిపతివాహనస్థానమందుండినా - వాహనస్థానాధిపతిలగ్నమందుండినా జూచినా వాహనవంతుండు- సప్తమమందు గురుశుక్రచంద్రులలోనొకరుండినా - గజాశ్వాందోళనాది భాగ్యవంతుడు- వాహనాధిపతిభాగ్యమందుండినను-ఉచ్చయందుండినను - ద్వితీయాధిపతితో గలసినను వాహనప్రాప్తికిసందియంబులేదు- చంద్రునితోశుక్రుడుగూడితేను వాహనముకలుగును- శుక్రునికిచంద్రుడుమూడింటనుండినను-చంద్రునికిశుక్రుడుమూడింటనుండిననుఆందోళికముసిద్ధించును చతుర్థాధిపతితో గురుశుక్రులలోనొకరుగూడినా వాహనప్రాప్తియగును - ద్వితీయాధిపతితో చతుర్థనవమాధిపతులలోనొకరుగలసినా వాహనప్రాప్తికలుగును - తృతీయమందుగాని - చతుర్థమందుగాని చంద్రుడుండిశుభునితో గలసినాచూడబడినా - అశ్వారోహణముగలుగును- చంద్రుడుచ్చుడయినవమాధిపతితో గూడితేను - అశ్వారోహణప్రాప్తియగును - వాహనాధిపతినీచుడయికేంద్రకోణలాభములలోనుండినట్లుయునను నిత్యవాహనసంచారి - గురుడుచతుర్థస్థానమందున్నాజూచినా - క్షేత్రములుకలుగును- భాగ్యరాజ్యాధిపతులలోనొకరైననుచతుర్థమునందుండినా చూచినా- బహుక్షేత్రములుకలుగును - మాతృస్థానాధిపతితో క్రూరగ్రహములుకలిసినా క్రూరులుదశమమందుండినా - మాతృస్థానమందుపాపులుండినను-పాపగ్రహదశలలోగాని- మాతృకారకునిదశలోగాని- మాతృనష్టముకలుగును - మాతృకారకునితో గలసినగ్రహదశలోనిసప్తమాధిపతిదశలోగాని - మాతృనష్టమవును - చతుర్థసప్తమాధిపతులలోనొకరైనను షష్టాష్టమద్వాదశశత్రుస్థానములలోనుండి పాపునితోగూడిననుగలిసినను మాతృక్షయరోగముకలుగును - నవమాధిపతిశుభునితోగలసిన నవమస్థానమందుండెను వాహనయోగముసిద్ధించును - అష్టమాధి

పతిబుధునితో కూడితేను సాపత్న్యమాతలు గుదురు| భుజాదులా భాధిపతిఅయివుండి చంద్రుని చేతచూడబడితే ను సాపత్న్యమాతకలుగును| భుజాదులాభాధిపతియు చంద్రునితో గలసి శనిరాహువుల చేత జూడబడితే సామాన్యజారస్త్రీఅవును| వాహనలాభాధిపతులుగలసి లాభస్థితులయితే వాహనయోగము కలుగును| చతుర్థాధిపతిగురువయి శుభక్షేత్రమునందుంటేనుబంధువృద్ధియవును చతుర్థాధిపతిపాపునితోగలసిఅనిష్టస్థానమందుంటేనుమందబుద్ధిగలవాడవును| యిటనిమాతృభావము సమాప్తము|| * * * * * * * * *

పంచమభావము

ద్వితీయపంచమ సప్తమాధిపతులలో నొకడైనను షష్ఠాష్టమద్వాదశస్థానములలోనుండియుభయపార్శ్వములయందు శత్రుగ్రహములుంటేనుగొడ్డువాడౌను| పంచమాధిపతిషష్ఠాష్టమములోగాని శత్రునీచరాసులలోనుండినను పుత్రహీనమవును| నవమమందుకూరగ్రహములున్నా పుత్రహీనము| పంచమాధిపతి పాపయుక్తుడయితేను పిండములుజారిపోవును పంచమనవమాధిపతులు పరస్పరదృష్టివంతులయితేను గొడ్డువాడవును| పుత్రస్థానమున శనియుంటేసంతానముకలిగిపోవును|అయిదింటరవియుంటేనొకకొమార్తుడుకలుగును| బుధుడుంటె| యిద్దరుకొమార్లుదుర్మార్గులయిపుట్టుదురు| గురువుంటేసుగుణమైన వార్లుగల్గుదురు| రాహువుంటె అన్యవీర్య సంతానముకలుగును| తనవీర్యమునష్టమవునని తాత్పర్యము| కేతువుంటె స్త్రీసంతానవృద్ధి| పంచమాధిపతిపురుషగ్రహమయితే ప్రథమమందుపుత్రజననము| పంచమాధిపతిశుక్రచంద్రశనిరాహువులలో నెవరితోగలసినా స్త్రీసంతానముకలుగును|బుధయుక్తమయితే కొమారులు కొమార్తెలుకలుగుదురు|పంచమమందు బుధుడున్నా మారిన్నాకొమా

లుగాకొమార్తెలుకలుగుదురు। గురువునవమమందున్నా మూ
నాబహుమందికొమార్తెలుకలుదురు।పంచమాధిపతితోగలసినా
టకతులాన్వృషభములలోవున్నా ప్రధమ మందుఆడశిశువుకలుగ
నుపంచమాధిపతిపురుష క్షేత్రపురుషగ్రహయుక్తమయి నాశే
చూడబడినాపురుషసంతానముకలుగునుగురుదులగ్నా పంచమా
లోనెక్కడనున్నాపుత్రజననముపంచమాధిపతిలగ్నాధిపతికలి
పంచమంలోవున్నా।చంద్రుడుకలిసినాచూచినానొకకొమారుడు
కలుగును। వారిద్దరిలోబుధుడుకలిసినాయిద్దరు కొమాళ్లుకలుగ
దురు। వారిద్దరిలోశుక్రుడుకలిసినాచూచినా ఆడశిశువులు కల
గుదురు। గురువుకలిసినాచూచినాకొమారులుకొమార్తెలుకల
గుదురు। కేతువుకలిసినాచూచినా।ఆడశిశువులుకలుగుదురు।పంచ
మాధిపతింకేంద్రకోణమిత్రక్షేత్రములలోనుండిశుభునిచేజూడబ
డినాకూడబడివాసంతానవృద్ధియవును। నవమమందుశుభుడుంటె
సంతానవృద్ధియవును। నవమమందుశుభుండుంటెుస్ఫోటకభయము
రాహువుంటె దేశాంతరసంచారిశనివుంటెవాతరోగిరవిచంద్రు
లలొనొకరైనా।పంచమములోనున్నాలాభస్థానంలోవున్నాబం
ధకమవును। లగ్నపంచమాధిపతులలొనొకరినిశత్రుగ్రహముచూ
స్తె।బంధవుడగును।పంచమసప్తమములలోక్రూరగ్రహమున్నా
పంచమనవమాధి పతులలో నొకరైన ను శత్రుగ్రహ ముతో చేరి
యుండినసుక్రూరగ్రహదాసులయందుండినను-గుండెనొప్పి-శూ
లనొప్పి - కడుపునొప్పి కల్గునుయిటనిపంచమభావముసమాప్తము

(షష్టమభావము-)

షష్టమమందుశని రాహువులలో నొక రున్నా అండరోగ
ముకలుగును - కుజరాహువులలోనెవరైనను సప్తమమందుంటె
భార్యకు - కుసుమరోగముకలును- షష్టసప్తమాధిపతులలోనెవరి
తోగాని కేతుకలిశినాచూచినారక్తకాసరోగముసిద్ధించును - ష

షష్ఠమములో శుభులుండె శత్రునాశము షష్ఠాధిపతిషష్ఠస్థానము
నుచూచినను గూడినను- శత్రునాశనమౌను షష్ఠస్థానము నుక్రూ
రులుచూచినా గూడినా శత్రువృద్ధియౌను షష్ఠమమందు రాహు
వుండె సర్పగండమున్ను గుహ్యరోగమున్ను కల్గును- శనివుండె
చోరభయమున్ను - శత్రుభయమున్ను- జ్వరగండమున్ను కల్గు
ను- కుజుడుండె- గ్రంధిరోగము- చంద్రుడుండె జలగండము-గు
రువుండె దీర్ఘరోగి బుధుడుండె - పైత్యరోగి శుక్రుడుండె
భార్యకువ్యాధి - షష్ఠాధిపతి ఉచ్ఛుడయితే అక్కడ రవియున్నా
బహుజ్ఞాతులుకలవాడు - షష్ఠనవమాధిపతుల లోనెవరైనను రా
హు కేతువులతో కూడితేను నీచ స్త్రీసంగమముకల్గును - అయిద్దరి
తో శనికలిస్తేను శూద్ర స్త్రీసంగమము- బుధుడు కూడితేను వైశ్య
స్త్రీసంగమము- గురుశుక్రులుచేరితేను బ్రాహ్మణ స్త్రీసంగమ
ము - రవిసంబంధమయితేను క్షత్రియ స్త్రీసంగమముగురురా
హువులుకలిసిన సప్తమమందుండెను- చండాల స్త్రీసంగమము-
అనగా శూద్రజాతి కేవలండాలసంగమముగాని। బ్రహ్మక్ష
త్రియ వైశ్యులకులములయితే। ఋతువైన త్రిరాత్రము లోనె సం
గమముకలుగునని భావము। షష్ఠాధిపతి పాపయుక్తుడయి నవమమం
దుండె । నిరంతరము స్వల్పభాగ్యవంతుడున్ను ।. శత్రుబాధగల
వాడున్ను । షష్ఠసప్తమాధిపతులలోనెవరితోనైననువ్యయాధిప
తిచూచినా గూడినా మూత్రకృచ్ఛ్రరోగముగలవాడు । షష్ఠస్థాన
మునకుజశనిరాహువులుండె అండరోగము కలుగును। గురురా
హువులులగ్నములో వున్నా అండరోగము । షష్ఠాధిపతి సప్తమం
లో వుండి శుభదృష్టికలిగితే స్ఫోటకభయముకలుగును। రాహు
వుండె। అంగవికారమౌను। కేతువుండె కుష్ఠురోగము । యిటని

షష్ఠమభావముసమాప్తము॥ * * * * * *

గోపాలరత్నాకరము.

(కళత్రభావమారంభము.)

సప్తమమందు శుభగ్రహములలో నొకరున్నా జాతిభ్రష్టుడు। అశుభగ్రహములను గురుచంద్రులలో నొకరైనను చూచినట్టయితే ఆచారనిష్ఠ గలవాడు। సప్తమాధిపతి బుధునితో కూడి రాహుదృష్టి కలిగి శత్రుడు కలిసితే ఏమాదితే కళత్రము చెడిపోవును। సప్తమమున గురుచంద్రులలో నొకరుండినను సుందరమయిన భార్య కలుగును। అన్యస్త్రీ పరజాతుడున్నా గును। శని వుంటె। కురూపము గల భార్య కలుగును. పరస్త్రీయందాసక్తి గలవాడు। రవిబుధులలో నొకరున్న కళత్రమందు విశ్వాసము లేక। అన్యస్త్రీయందాసక్తి గలవాడు। శుక్రబుధులలో నొకరున్నా బహుకాముగా నుండును। సప్తమాధిపతి గురునితో గూడితె ద్వికళత్రయోగము। పంచమాధిపతితో కలిసితే ద్వికళత్రయోగము న్నా కలుగును। శనిరాహువులలో నొకరు కలిసిన రెండు మూడు కళత్రములు కలుగును। అందు ప్రథమకళత్రమునకు సంతానము కలిగిన ద్వితీయకళత్రమునకు సంతానము నశించును ద్విస్వభావములో శుక్రుడుండి శుభగ్రహువులు గూడితే మూడు కళత్రములు కలుగును శుక్రుడు స్థిరరాశిలో వుండి రవిబుధులలో నొకరుండిన। చూచిన ద్వికళత్రమౌను। ప్రథమకళత్రమునకు సంతానము నష్టమౌను ద్వితీయకళత్రమునకు కొద్దిసంతానము కలుగును। శుక్రుడు స్థిరరాశియందుండి కేతుదృష్టి కలిగితేను కళత్రమునకు సంతానము నశించును। శుక్రుని గురుడు చూస్తేను ద్వికళత్రయోగము। ప్రథమకళత్రమునకు ముగ్గురు సంతానమున్నా। ద్వితీయకళత్రమునకు యిద్దరు సంతానమున్నా కలుగును। సప్తమాధిపతి షష్ఠాష్టమద్వాదశములలో నున్నా ద్వికళత్రయోగము। సప్తమమందు క్రూరగ్రహమున్న క్రూరగ్రహదృష్టి కలిగిన క్రూరక్షేత్రములకు తెగియయి న కళత్ర [illegible] సంగతమయినా సప్తమాధిపతి క్రమము

